

16వ పేజీలో...

## కమనీయం.. రమణీయం.. రామయ్య కళ్యాణం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 14, జనవరి 2024 16 పేజీలు

# సంబురాల.. సంక్రాంతి





### నేడు భోగి.. రేపు సంక్రాంతి

### తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి

కొత్తగూడెం, ప్రభాతవార్త: సాధారణంగా పండుగలంటే ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. అయితే సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఎంతో కష్టపడి చేసుకునే పండుగ సంక్రాంతి... ఈ పండుగ అంటే గుర్తుకొచ్చేది రంగ వల్లులు.. గొబ్బెమ్మలు.. భోగిపండ్లు.. భోగి మంటలు... కోడిపందేలు... డూడూ బసవన్నలు.. గాలిపటాలు... పిండివంటలు... పంటలు పూర్తై ఇంటికి వచ్చే ధాన్యపు రాశులు... పండుగకు ముందు పది రోజుల ముందు నుంచే ఇళ్ల ముందు రకరకాల ముగ్గులతో అమ్మాయిలు ఒకరితో ఒకరు పోటీలు పడుతుంటారు.. అందులో అందమైన గొబ్బెమ్మలను అలంకరిస్తారు. దీంతో పండుగ కళ ఉట్టిపడుతుంటుంది. ఇక పండుగ రోజు పెద్ద పెద్ద ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు, ఇతర కూరగాయలు వేసి ప్రత్యేకంగా అలంకరించే ముగ్గులు చూపరులను ఆకట్టుకుంటాయి. పల్లె ప్రాంతాల్లో ఈ పండుగ కళ మరింత కనిపిస్తుంది. ఇళ్లకు కూతుర్లు, అల్లుళ్లు రాకలు, కొత్తబట్టలు హడావుడితో పండుగ అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.

2 లో..



## రైతులకు ఒకేసారి రుణమాఫీకి
# కసరత్తు

- లేనిపక్షంలో రెండు దశల్లో పూర్తి
- వడ్డీభారం పడకుండా సమాలోచనలు
- రుణమాఫీకి ప్రత్యేక కార్పొరేషన్
- బ్యాంకుల ద్వారా చెల్లించే రీతిలో ఏర్పాట్లు
- ఆర్థిక సంస్థలతో ప్రభుత్వం సంప్రదింపులు
- 2023 డిశెంబర్ 7 కటాఫ్ తేదీ నిర్ణయం

రఘునాథపాలెం, ప్రభాతవార్త : గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు పంట రుణాలను ఒకేసారి మాఫీ చేస్తామని ఇచ్చిన భరోసాకు కసరత్తు జరుగుతుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డిసెంబర్ 7వతేదీన కొలువుదీరింది. ఈ తేదీ వరకు ఉన్న రూ. 2లక్షల లోపు పంట రుణాలను పరిగణలోకి తీసుకొని మాఫీ చేసే యోచనలో ఉంది. ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు స్పష్టమైన గణాంకాల వివరాల సేకరణ సమర్పించాలని ఎస్ఎల్‌బిసీని ఆదేశించినట్లు తెలుస్తుంది.



16వ పేజీలో...

### ఆరేళ్ళ తర్వాత ఆయిల్‌ఫెడ్ గుట్టురట్టు

## దగాకోర్..
# పామాయిల్ అంట్లు

- 12 ఎకరాల్లో 60శాతానికి పైగా "ఆఫ్‌ప్లాంట్స్"
- రైతుకు రూ.అరకోటి నష్టం
- ఇలాంటి కల్తీలు ఇంకెన్నో
- పత్రికలవారి ముందు బావురుమన్న రైతులు
- న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న బాధితులు

సత్తుపల్లి-అశ్వారావుపేట/ప్రభాతవార్త

అధిక ఆదాయాలు అందించాల్సిన పామాయిల్ రంగంలో., అక్రమాలు ఒకటొకటిగా బహిర్గతమవుతున్నాయి. ఒకటా రెండా ప్రతీదీ వివాదమే. మొక్కలకు జబ్బులొస్తే ఆదుకునే నాధుడు లేడు. వ్యాధి నిర్ధారణకే దిక్కుమొక్కూ కనిపించదు. ఇలాంటి పరిస్థితుల్లో సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో 12 ఎకరాల్లో రైతులు., ఆయిల్‌ఫెడ్ ని నమ్మి నిలువునా మోసపోయారు. నకిలీ విత్తనాలతో(ఆఫ్‌టైప్) ఆయనకు లెక్కచూసుకుంటే రూ.50లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. పబ్లిక్‌రంగ సంస్థ కదా ఇక్కడ అంతా పారదర్శకంగా ఉంటుందిలే అనుకున్న వారందరికీ ఇదంతా కేవలం



2 లో..





# సంబురాల సంక్రాంతి

**(మొదటి పేజీ తరువాయి..)**

– తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి... ఈ పండుగ రోజుల్లో అందరి ఇళ్లు కొత్త అల్లుళ్లు, బంధుమిత్రులతో కళకళలాడుతుంటాయి. సంక్రాంతి అంటే సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగింది కనుక మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి.. తర్వాత వచ్చేది కనుమ.. ఈ పండుగను హిందువులు వివిధ రాష్ట్రాల్లో పేర్లు వేరైనా పవిత్రంగా జరుపుకుంటారు. దీన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సంక్రాంతి అని... తమిళనాడులో పొంగల్ అని పిలుస్తారు. ఈ పండుగ విశిష్ట ఏమిటంటే.. నెల రోజుల ముందుగానే పండుగ హడావుడి మొదలవుతుంది. ప్రతీ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు స్వాగతం పలుకుతుంటాయి. వేకువజామున హరినామ కీర్తనలతో హరిదాసు నెలంతా వస్తూ ప్రజలను భక్తి మార్గం వైపు మరలుస్తాడు. గంగిరెద్దులు, కోడిపందాలు, ఎడ్ల పందాలు ఈ పండుగ సందర్భంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మన సంప్రదాయం మొత్తం ఈ పండుగలో ప్రతిబింబిస్తుంది... భోగభాగ్యాల భోగి నాడు ఇంట్లో ఉన్న పాత సామాగ్రి, ఆవుపేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో మంటలు వేస్తారు. వీటినే భోగి మంటలు అని పిలుస్తారు. ఇక మరో ప్రత్యే కత ఏమిటంటే బొమ్మల కొలువు... మన పూర్వీ కుల సంప్రదాయం, వారు వాడిన వస్తువులను ఇప్పటి చిన్నపిల్లలు మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే పలు రకాల బొమ్మలతో ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. ఇక చంటి పిల్లలు ఉన్న వారు వారికి తలపై రేగిపండ్లు పోసి వాటిని అందరికీ పంచుతారు. దీనినే భోగి పండ్లు అని కూడా అంటారు. ఇక సంక్రాంతి నాడు వేకువ జామునే లేచి స్నానాలు ఆచరించి ఆడపడుచులు ఇంటి ముందు ముగ్గులు వేస్తుంటారు. పెద్దవారు ఇంటికి తోరణాలు కడతారు. సేమియా పాయసం, గారెలు, బూ రెలు మొద లైన ఇండివంటలను ఆరగించి పని వారికి, రజకులకు, క్షురకులకు, ఇంకా ఇంటి చుట్టు పక్కల వారికి వండుకున్న పిండివంటలను రుచి చూపిస్తారు. కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. ఎక్కడున్నా భార్యతో కలిసి అత్తవా రింటికి వెళ్లడం ఈ పండుగ ప్రత్యేకత. ఈ రోజు ను పితృతర్పణాలు సమర్పిస్తారు. ఈ పండుగ ఒక ఎత్తు అయితే దీనికి ముందు, వెనుక వచ్చేభోగి, కనుమ కూడా అంతే ప్రత్యేకతను కలిగి ఉంటుంది.



# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



ప్రభాతవార్త, సూర్యాపేట

ప్రజలకు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంస్కృతి సంప్రదాయాలతో పండుగను జరుపుకోవాలన్నారు. సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులను సంతోషాలను నింపాలని కోరారు. అదే విధంగా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ కూడా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# నడిగూడెం ఎంపీవో సస్పెన్షన్

నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త

నడిగూడెం మండల పంచాయితీ అధికారి(ఎంపీవో) ఎర్ర లింగారెడ్డిని సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం రాత్రి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ తెలిపారు. కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ ఎంపీవోపై పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయడంతో సస్పెన్షన్ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయితీలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల నిధులకు సంబంధించి బిల్లులు ఎంపీవో నిలుపుదల చేయించారని ఆమె చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా ఆయన ప్రజాప్రతినిధి పట్ల అనుచితంగా ప్రవర్తించారని, పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయగా కలెక్టర్ లింగారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపిడివో తెలిపారు.

# న్యాయశాఖ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారు: జిల్లా జడ్జి ఎం.నాగరాజు




నల్లగొండ అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:

న్యాయశాఖ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో పనిచేస్తు న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంపొందిస్తున్నారని జిల్లా జడ్జి ఎం.నాగరాజు పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు మాట్లాడుతూ కోర్టులోని ఉద్యోగులమంతా ఐక్యమత్యంగా పనిచేస్తే అందరికి న్యాయం త్వరగా జరుగుతుందన్నారు. నల్లగొండ జిల్లా కోర్టు ఉద్యోగుల పనితీరు చాలా బాగుందని హితాబు ఇచ్చారు. యువతరం నేటి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. టీంవర్క్ సక్రమంగా ఉంటే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఉద్యోగులకు సర్వీస్ ప్రకారంగా పద్ధతిగా ప్రమోషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలన అధికారి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పి.గణపతి, కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. విద్యాసాగర్‌రెడ్డి, కోశాధికారి ఎండి లతీఫ్‌పాషా, ఉపాధ్యక్షులు ఆర్.గిరిధర్, నాయకులు రాంబాబు, జంగయ్య, సరిత, ఉష,కిరణ్, చిన్న మల్లయ్య, తిరుమలేష్ శివకుమార్ పాల్గొన్నారు.

# దగాకోర్ పామాయిల్ అంట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

భ్రమ మాత్రమే అనిపించేలా ఈ రైతుతోటల్లో 60 శాతానికి పైగా కల్తీ విత్తనాలు చెలరేగిపోయాయి. అసలే ఓ పక్క తెలంగాణా ఆయిల్ ఫెడ్ మీద ఈ విషయంలో అనేక అనుమానాలు కొద్దిరోజులుగా ప్రచారంలో ఉన్నాయి. విదేశాలనుంచి సీడ్‌లింగ్స్ కొనుగోలు అంశంలో శాస్త్రీయ నియమాల నిర్లక్ష్యం, దరిమిలా ఇదులో ఎంతమేర రైతుకు ఇవి పెరిగి పెద్దయి సంతృప్తికర దిగుబడులు ఇస్తాయో చూడాలంటూ వస్తున్న వార్తలకు తాజా పర్యవసానం మరింత బలం చేకూరుస్తూ, 12 ఎకరాల విస్తీర్ణంలో 600 కి పైగా పోతు చెట్లు(ఆఫ్‌ప్లాంట్స్) ఆరేళ్ళ వయసుకి చేరుకున్నాయి. వీటిని ఇప్పుడు తీయలేరు.,అలా అని ఉంచలేరు. అవి కేవలం అలంకారం మాత్రమే తప్ప కిలో పామాయిల్ కూడా దీన్నుంచి రాదు.

**బాధిత రైతుల ఆక్రందన :**

సత్తుపల్లి మండలం నారాయణపురం కి చెందిన పుచ్చకాయల.రమేష్‌రెడ్డి, పుచ్చకాయల.సోమిరెడ్డి, అనే బాధిత రైతులు ఆరేళ్ళ క్రితం "స్ప్రింగ్ వెరైటీ" పామాయిల్ మొక్కలు నాటుకున్నారు. 12 ఎకరాలకు వీళ్ళకి అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ నర్సరీ మొత్తం 700 మొక్కలు సమకూర్చింది. 2017-2018 సంవత్సరాల కన్‌సైన్‌మెంట్‌లో ఇవి ఇక్కడి నర్సరీలోనే పెరిగాయి. కాగా తగిన ఆదాయం వస్తుందనే ధీమాతో ఆ ఇద్దరు రైతులు ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.30వేల పెట్టుబడి పెట్టి కింటికి రెప్పలా కాపాడుకున్నారు. మూడేళ్ళ నిండాక ఆదాయం వస్తుంది కదా అని కోటి ఆశలు పెట్టుకున్న వీళ్ళకి, ఆరేళ్ళు నిండినా పిడికెడు పామాయిల్ పళ్ళు కనిపించకపోయే సరికి.,అప్పటికి గానీ ఇందులో ఏదో మోసం



జరిగిందని గ్రహించలేకపోయారు. నిజానికి ఈ రైతులు బయటికి వచ్చి పదిమందితో అనుభవాలను పంచుకునే వారు కాదు. వారిపనేదో వారు చేసుకుని వెళ్ళిపోతుంటారు. అందువల్ల తమతోటంతా "ఆఫ్‌టైప్ ప్లాంట్స్" అని తెలుసుకోడానికి ఇంత సమయం పట్టింది. ఇప్పుడైనా పొరుగున ఉన్న రైతుసంఘ ప్రముఖులు తుంబూరు.మహేశ్వరరెడ్డి కి విషయం చెప్పాకగానీ ఆయన ఆధ్వర్యంలో పరిశీలన జరిగాక కానీ, శనివారం నాడు విషయం వెలుగులోకి వచ్చింది. తీరా పరిశీలిస్తే ఈ 12 ఎకరాలకు సరఫరా కాబడిన మొత్తం 12 ఎకరాల్లోని 700 మొక్కలకు గాను ఏకంగా 500 జన్యుపరమైన లోపాలున్న ఆఫ్‌ప్లాంట్స్ గా తేలిపోయింది. మధ్య మధ్యలో చావు మొక్కల పేరుతో 150 దాకా రిప్లేస్ చేశారు. లేకపోతే అవికూడా ఈ లెక్కలోకే వచ్చి ఉండేవి. ఇన్ని సంవత్సరాల కాలం రైతుకి వృధా అయిపోయింది. తాను పెంచుకున్న తోట ఎందుకూ పనికిరాదని తెలిశాక ఆ రైతుల్లో ఏడుపాకటే తక్కువ. ఇప్పుడు వీళ్ళని ఆదుకునే నాధుడెవరు ? కెవి.రంగారెడ్డి డివిజనల్ మేనేజర్‌గా, రాజేశం నర్సరీ ఇంచార్జిగా పనిచేసిన కాలంలో ఒక ఎకరాని యూనిట్‌గా తీసుకుంటే, 2శాతానికన్నా తక్కువగా ఇలాంటి "ఆఫ్‌టైప్ ప్లాంట్స్" ని అనుమతించేవారు. అంతకుమించి నర్సరీలో కనిపించేవి కూడా కాదు. ఎక్కడైనా కనిపించినా దానిమీద ఎన్నో అధ్యయనాలు, దిద్దుబాటు చర్యలు ఉండేవి. అలాంటి విశ్వసనీయత గల తెలంగాణా ఆయిల్‌ఫెడ్ లో ఈరోజున ఇంతటి దుస్థితి దాపురించిందంటే దీనికి ఎవర్ని బాధ్యుల్ని చేయాలి. ఫెడరేషన్నా ? ఉద్యానవన శాఖనా ? కల్తీ వార్తలు పత్రికల్లో ఇబ్బడిముబ్బడిగా వస్తున్నా కనీసం కన్నెత్తి చూడని ప్రభుత్వాలనా ? లేక అమాయక రైతుల దురదృష్టాన్నా ? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే దిక్కుకూడా ఉండదు.

**న్యాయ పోరాటానికి సిద్ధం :**

ఈ క్రమంలో బాధిత రైతులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. పొరుగున ఉన్న చింతలపూడి మండలంలో ఇలాంటి కల్తీలమీదనే అక్కడి బాధిత రైతులు ఎపి కమీషనర్ కి ఫిర్యాదు చేయగా, ఆయన శాస్త్రీయ అధ్యయనానంతరం, ఎకరాలకు రూ.3.60లక్షల పరిహారం ఇవ్వాలని పేరెంట్ కంపెనీకి ఆదేశాలిచ్చారు. కాకపోతే అది హైకోర్టులో అప్పీల్‌మీద ఆర్డర్ అప్‌లోడ్ కోసం వెయిటింగ్‌లో ఉన్నది. ఇంతలోనే సత్తుపల్లి మండలంలో కూడా ఇదే దుస్థితి దాపురించడంతో.,రైతులు మొత్తం మీద రూ.50లక్షల నష్టపరిహారాన్ని డిమాండ్ చేస్తూ ముందుకు వెళ్ళబోతున్నారు. ఏం జరుగుతుందో చూద్దాం.

**ఎడిహెచ్ వివరణ:**

దీనిపై ఖమ్మం హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి వద్ద.,ప్రభాతవార్త ప్రస్తావించగా.,ఇది ఖచ్చితంగా "జెనిటికల్ డిసార్డర్ ఆఫ్‌ప్లాంట్స్" గా ధృవీకరించారు. తాను ఈ తోటని రైతు ఫిర్యాదు మేరకు సందర్శించానన్నారు. చాలా తోటల్లో ఏడేళ్ళ వయసులోనూ సమస్య కనిపిస్తున్నదని, ప్రైమరి నర్సరీ స్టేజ్-తదుపరి సెకెండ్ స్టేజ్‌లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. పుచ్చకాయల సోమిరెడ్డి విషయంలో చెట్లు తొలగించి కొత్తవి వేసుకోవడం మినహా మరో సాంకేతిక మార్గం లేదని ఆమె స్పష్టం చేశారు.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండలంలోని గట్టు సింగారం గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రథమ బహుమతి దక్కించుకున్న నూతనకల్లు జట్టుకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరకంగా మానసికంగా అభివృద్ధి జరుగుతుందని, క్రీడల వల్ల జాతీయ ఐక్యత స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్, రవీందర్, ధనుంజయ్, మండల అధ్యక్షులు కడియం సోమయ్య, కురాకుల వెంకన్న, పిట్టల అశోక్, చింతల రామకృష్ణ, రాచకొండ కృష్ణ, సుదర్శన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

## - వాహన తనిఖీల్లో పట్టివేత- ద్విచక్ర, నగదు, బంగారం స్వాధీనం- కేసును చేదించిన టాస్క్‌ఫోర్స్

క్రైమ్ ఖమ్మం, జనవరి 13: ఒరిస్సా లోని చిత్రకూట్ ఏరియానుండి అక్రమంగా తీసుకువచ్చి ఖమ్మం పరిసర ప్రాంతాల్లో విక్రయించి డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో గంజాయి పాకెట్లను, ద్విచక్ర వాహనాలపై తీసుకువెళ్తున్న క్రమంలో అనుమానంతో అట్టి వాహనాలను తనిఖీల్లో గంజాయి పట్టుబడింది. ఖమ్మం అర్బన్ ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నగర ఏసిపి యస్‌పి హరికృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఎసిపి శివరామయ్య వెల్లడించిన వివరాలు ఇలావున్నాయి, శ్రీశ్రీ సర్కిల్ వద్ద పెంట్రోలింగ్‌లో వున్న ఖానాపురం పోలీస్ సిబ్బంది వాహన తనిఖీల్లో నెంబరు ప్లేట్ లేని ముగ్గురు వ్యక్తులును సోదాచేయగా వారిలో ఒక వ్యక్తి పారిపోగా మిగతా ఇద్దరు పోలీస్‌లకు పట్టుబడ్డారు. అట్టి వాహనంపైన ఉన్నటువంటి లగేజీ బ్యాగులో రెండు ప్లాస్టిక్ కవర్‌లలో రెండు కేజీల బరువుగల గంజాయి పాకెట్లు దొరికాయి. అక్కడికక్కడే పంచులను పిలిపించి వారి సమక్షంలో విచారించగా మౌలానా, అఫ్రోజ్ అనే వ్యక్తులు ఎసి మెకానిక్ పనులు చేసుకుంటూ ఇలాంటి జల్సా అలవాట్ల బారినపడి డబ్బే లక్ష్యంగా గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. పరారిలో వున్న రెండో వ్యక్తి ఖాశీం మైనర్ బాలుడు. వీరందరూ ఒన్‌టౌన్ ఏరియాలో స్కూటీ, ఖానాపురం హవేలీ పరిధిలో వృద్ధురాలి మెడలో మూడుతులాల బంగారు గొలుసు దొంగిలించి చిట్టి విజయేందర్ ద్వారా మరిపెడ ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్టు అంగీకరించారు. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించడంతో నగదు ద్విచక్ర వాహనం, బంగారం స్వాధీన పర్చుకొని కేసు దర్యాప్తుచేస్తున్నారు. కేసును చేధించడంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రధాన పాత్ర పోషించారు. ఈ సమావేశంలో సిఐ తుమ్మలపల్లి రవికుమార్, ఎస్‌ఐలు ఎస్ తిరుపతి, ఎస్ వీరేందర్ , ఎన్ రాము పాల్గొన్నారు.

# పాపం.. కౌలు రైతు కంట కన్నీరుతో మిర్చి రైతు

## -గుర్తు తెలియని వ్యక్తులచే మిర్చి తోట పై గడ్డి మందు స్ప్రే-ఆలస్యంగా గుర్తించిన బాధిత రైతు ఎకరం 10గుంటల్లో మిర్చి పంట నష్టం

కారేపలి, జనవరి 13, ప్రభాతవార్త : సమాజంలో మనుషుల మధ్య రాగద్వేషాలు, బేధాభిప్రాయాలు ఉండటం సహజమే. ఎదుటివారి ఎదుగుదలను తట్టుకోలేక పలు రకాలుగా ఇతరులును కొందరు బాధపెట్టడం చూస్తూనే ఉంటాం. అయితే ఇది మానవ సమాజంలో ఎక్కడో ఒకచోట జరుగుతన్న సంఘటనలు చూస్తూ ఉంటాం.... అయితే నేడు ఎన్నో వ్యయ ప్రయాసాలునోర్చి కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్న రైతు కుటుంబం మిర్చి తోట ఏపుగా ఎదిగి మంచి దిగుబడి వచ్చే తరుణంలో అసూయపరులైన గుర్తు తెలియన వ్యక్తి ఏవో పాత సంఘటనలు తన మథిలో ఉంచుకొని అర్ధరాత్రి సమయంలో మిర్చి తోటపై కలుపు మందు పిచికారి చేయడం అంటే... నేటి సమాజం ఎక్కడికి పోతుందో...? అర్ధం కాని పరిస్దితి. ఆరుగాలం కష్టపడి శ్రమించి ఎన్నో ఆశలు పెట్టుకుని చంటి పాపల చూసుకుంటున్న మిర్చి తోటను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయాల్లో గడ్డి నిర్మూలించేందుకు పిచికారి చేసే మందును మిర్చి తోట పై చల్లడంతో కాపు కాసి మిర్చి వేరే సమయానికి వచ్చిన తోట ఎండిపోవడంతో సంబందిత రైతుకు రూ. 4లక్షలకు పైగా ఆర్దికంగా నష్టం వచ్చిన సంఘటన సింగరేణి మండలం పెదమడంపల్లి





గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండలం అనంతరంతండాకు చెందిన బోడ బాలాజీ, పెదమడంపల్లికి చెందిన రైతు కొరివి ఏలియాకు చెందిన ఎకరం 30గుంటలు, కొనకంచి వినోద్‌కు చెందిన ఎకరం 20గుంటలు మిర్చి సాగు చేసేందుకు కౌలుకు తీసుకున్నాడు. తాను సాగు చేస్తున్న 3ఎకరాలలో మిర్చి తోట వేసి రూ. 6లక్షలకు పైగా పెట్టుబడులు పెట్టాడు. మిర్చి తోట ఏపుగా ఎదిగి కాపుగా వచ్చిన సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి అర్ధరాత్రి సమయాల్లో మిర్చి తోట పై కలుపు గడ్డి మందు పిచికారి చేశాడు. దీనిని సంబంధిత రైతు గమనించలేదు. తోటలకు ఇటీవల కాలంలో విపరీతంగా తెగుళ్ళు రావడంతో ఏదో ఒక తెగులు వచ్చిందని రోజు విడిచి రోజు మిర్చి తోటకు స్ప్రే చేస్తున్నాడు. అయినా మిర్చి తోటకు ఆకులు రాలిపోవడంతో పాటు పలుచోట్ల మిర్చి చెట్లు ఎండిపోతున్నాయి. దీంతో గత 2రోజులుగా తోట యందు మార్పులు వచ్చి ఆకులు ఎండిపోవడంతో అప్పుడు రైతు బాలాజీ కలుపు నివారణకు గడ్డి మందు స్ప్రే చేసినట్లు ఆలస్యంగా గమనించాడు. దీంతో బాధిత రైతుకు చెందిన ఎకరం 10కుంటలకు పైగా మిర్చి తోట తీవ్రంగా నష్టపోయింది. ఈ విషయాన్ని తెలుసుకొని పులువురు రైతులకు తనకు జరిగిన నష్టాన్ని గూర్చి వివరించారు. ఇకపోతే బాలాజీకి సంబందించి మిర్చి తోటలో 3నెలల క్రితం రూ. 5వేలు విలువ చేసే నీటి పైపులు దొంగలు ఎత్తుకెళ్ళారని, స్దానిక కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు. తనకు జరిగిన మిర్చి పంట నష్టంపై స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత రైతు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వలసకూలీ మృతి

## - మరోఇద్దరికి గాయాలు

పాల్వంచ క్రైం, - ప్రభాతవార్త: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం పాలవగా మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటన మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శనివారం మద్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... జిల్లాలోని టేకులపల్లి సంపత్‌నగర్‌కు చెందిన పల్లపు శ్రీను (42) భార్య పిల్లలతో కలిసి ఒడిస్సా ప్రాంతానికి వలస కూలీగా వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సంక్రాంతి పండుగ నేపద్యంలో సొంతూరుకు కొడుకు వెంకటేస్వామి, సోదరుని కొడుకు సంతోష్‌తో కలిసి తన బైక్‌పై (టీఎస్ 28 డీ 0483) సంపత్‌నగర్‌కు బయల్దేరాడు. జగన్నాథపురం శివారు ప్రాంతానికి చేరుకోగానే ఎదురుగా వస్తున్న మరో బైక్ (టీఎస్



04 ఎఫ్‌జే 8407) ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. శ్రీను తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహానికి



పోస్టుమార్టం అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య మంగతో పాటు వృద్దురాలైన తల్లి, కొడుకు, కుమార్తె ఉన్నారు. కాగా మృతునితో పాటు భార్య మంగా, కొడుకు వెంకటస్వామి, ముగ్గురు ఒరిస్సా ప్రాంతంలో రాళ్లు కొట్టే పని జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య మంగ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అనంతగిరి, జనవరి 13 ప్రభాతవార్త



ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాలారం గ్రామ శివారులో పాలేరు వాగు నుండి అనంతగిరికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ కాసాని వెంకయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## అక్షింతల వితరణ

అనంతగిరి, జనవరి 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో అయోధ్య రామాలయం నుండి తీసుకువచ్చిన అక్షింతలను గడప గడపకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాటాడుతూ ఈ నెల 22న అయోధ్యలో నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవం స ందర్బంగా అక్షింతల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, పగిడి రామారావు, దాములూరి సత్యనారాయణ పార్వతి, గద్దె శ్రీనివాసరావు, చుండూరు మురళి, వంగవీటి శ్రీనివాసరావు, వల్లభనేని బ్రహ్మం, బొర్రా నవీన్, గోపి, బుడిగ శ్రీకాంత్, చుండూరు రజిని, పగిడి రాణి, గద్దె సరళ, వంగవీటి కళావతి, సీతమ్మ, బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, వీరబాబు, గ్రామ పెద్దలు, రామ భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుండే సంస్కృతి సాంద్రాయాలు, నైతిక విలువలు



**నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త;** విద్యార్థులకు పాఠశాల స్థాయినుండే మన సంస్కృతి సాంద్రాయాలు, నైతిక విలువలు నేర్పిస్తున్నామని, వారికి మన సాంప్రదాయాలు అర్ధమయ్యేలా అన్ని పండుగలను, వాటి ఆచరణలో పాటించే సాంప్రదాయాలను నేర్పిస్తున్నామని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ కరెస్పాండెంట్ మట్ట చెన్నయ్య తెలిపారు. పాఠశాల ఆవరణలో అంబరాన్నంటే సంక్రాంతి సంబరాలను విద్యార్థులతో కలిసి నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల రంగవల్లులు దిద్దడంతో పాటు గాలి పటాలు ఎగురవేయడం, బొమ్మల కొలువు, గంగిరెద్దులాట, ఎరకలి నాంచార్యుల నాంచారి పోటీలలో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. వివిధ కళాప్రదర్శనలు కనులవిందుగా ప్రదర్శించి అందరి మన్ననలను పొందారు. కార్యక్రమంలో చైర్మన్ మట్ట సబిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదదండ్రులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ కామేశ్వరరావుకు అరుదైన అహ్వానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



జాతీయ స్థాయిలో ప్రదం అనే స్వచ్ఛంద సంస్థ అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తూ ఈ సంవత్సరంకు గాను దేశవ్యాప్తంగా 14 సంవత్సరం లోపు పిల్లల విద్య, వివిధ అంశాల స్థితిగతులు తెలుసుకొనుటకు సర్వే చేపట్టింది. ఆ సర్వే రిపోర్ట్ ఈ నెల 17వ తేదీన రిలీయ్ చేయడానికి భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల కామేశ్వరరావుకు ఆహ్వానం అందింది. సర్వే రిపోర్ట్ రిలీజ్ కార్యక్రమంకు హాజరు అవుటకు సంబంధించిన విమానయాన ప్రయాణ ఖర్చులు ఆ సంస్థ చెల్లిస్తూ ఆహ్వానిస్తున్నట్లు ప్రదం సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## దివ్యాంగురాలికి గురువు ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం కలివేరు గ్రామానికి చెందిన కారం సావిత్రి పుట్టుకతోనే పోలియో వ్యాధిస్తురాలు. ఇటీవల దివ్యాంగురాలికి ప్రమాదవశాత్తు కింద పడి చెయ్యి విరిగింది. చర్ల చెందిన మీ కోసం మేమున్నాం టీం చైర్మన్ నీలిప్రకాష్ ఆద్వర్యంలో వాట్సాప్ పోస్టుతో పలువురు దాతల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయాన్ని వాట్సాప్ గ్రూఫ్ ద్వారా తెలుసుకున్న భద్రాచలం గిరిజన గురుకులంలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న తోటమళ్ల బాలయోగి ఆమెను పరామర్శించేందుకు శనివారం కలివేరు గ్రామంలోని సావిత్రి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో సావిత్రి భద్రాచలం వెళ్ళడంతో సావిత్రి సోదరుడు తాను తీసుకెళ్ళిన పండ్లు ఇచ్చి, సావిత్రి చేతి ఆపరేషన్ కోసం తన వంతు సహకారంగా రూ.1000 అందించారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తోటమళ్ళ బాలయోగి హిస్టరీ సివిక్స్ లెక్చరర్గా పనిచేశారు. అదే సమయంలో సావిత్రి ఇంటర్‌లో హెచ్ఈసీ గ్రూప్ చదివింది. దివ్యాంగురాలు అయినప్పటికి ఎంతో బాగా కష్టపడి చదివిందని తెలిపారు. శిష్యురాలకు ఆపద వచ్చిన విషయం తెలిసి వెళ్ళానని, ఆపరేషన్‌కు సంబంధించి వైద్యులతో మాట్లాడి తన వంతు సాయం చేస్తానన్నారు. ఆయనతో పాటు తోటమళ్ళ సురేష్‌బా పాత్రికేయుడు గుమ్ములూరు శ్రీనివాస్ ఉన్నారు.

## న్యూసెంచరీ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శనివారం న్యూసెంచరీ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు జరుపుకుంటూ సంక్రాంతి గొప్పతనాన్ని విద్యార్థు లకు ప్రధానోపాధ్యాయులు అశిక్ లైక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 29వ జరిగే పీడీఎస్‌యూ జిల్లా కౌన్సిల్‌ను విజయవంతం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా ముఖ్యుల సమావేశంలో భద్రాచలం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు జే.మంజుల, జిల్లా అధ్యక్షుడు ఎ.సాంబ మాట్లాడుతూ .. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి విద్యారంగంలో నిర్లక్ష్యం చేస్తూ వాస్తవ భౌతిక పరిస్థితుల నుండి విద్యను దూరం చేస్తూ మూఢ నమ్మకాలను పెంచి పోషించే విధంగా విద్యా రంగాన్ని రూపు దిద్దుతూ మత రంగు పులుముతూ విద్యార్థులను మతోన్మాదులగా తయారు చేసే ప్రమాదం ఉందని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చి కార్పొరేట్, ప్రైవేటు పరం చేసి పిండి కొద్ది రొట్టె అన్న చందంగా చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యపై దృష్టిసారించాలని, స్కాలర్‌షిప్, రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉందని, అయినా ప్రభత్వం పెండింగ్ బకాయిలపై స్పందించడం లేదని, ఆందోళనలు నిర్వహస్తామని, ఇలాంటి అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ రాష్ట్రంలో, జిల్లాలో పీడీఎస్‌యూ విద్యార్థులకు మమేకమై ప్రయాణం చేస్తుందని, ఈ క్రమంలో నూతన ఉత్తేజంకపై జిల్లా జనరల్ కౌన్సిల్ విద్యార్థులు, యువకులు, కార్మిక వర్గం, రైతాంగం, అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి మద్దతును తెలియజేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లా కోశాధికారి జే.గణేష్, జిల్లా నాయకుడు ప్రణయ్, నాయకులు ప్రియాంక, చరణ్, సంతోష్, అంజుమ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు రోజు ఉత్కంఠంగా సాగిన వైఎంసీ క్రికెట్ టోర్నీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసిన బ్లూ క్యాప్స్ భద్రాచలం జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 116 పరుగులు చేసి 6 వికెట్ల నష్టపోయారు. 117 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మని ఎలేవేన్ బూర్గంపహాడ్ జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 8.3 బంతుల్లో 3 వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి విజయం సాధించింది. మని ఎలేవేన్ బూర్గంపహాడ్ జట్టు నుండి కార్తీక్ 22 బంతుల్లో 52 నాటౌట్, విష్ణు 20 బంతుల్లో 52 నాటౌట్‌గా నిలిచి రెండు అర్ధ సెంచరీలు తమ జట్టుకు అందించారు. 22 బంతుల్లో 52 పరుగులు చేసి బౌలింగ్లఓ ఒక వికెట్ తీసిన కార్తీక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. రెండో మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన నగరం జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 88 పరుగులు చేసి 4 వికెట్లు నష్టపోయారు. 89 పరుగులు విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆశ్వరాపు పేట జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో బంతుల్లో 7 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసి బౌలింగ్‌లో 2 వికెట్లు లికించుకొని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మూడవ మ్యాచ్‌లో మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన గుంటుపల్లి ఎలేవన్ భద్రాచలం జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 98 పరుగులు చేసి 8 వికెట్లు నష్టపోయారు. 99 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన నాయక్ 11 రెగళ్ళ జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి పరాజయం చెందారు. గుంటుపల్లి ఎలేవన్ భద్రాచలం జట్టు ఆటగాడు నర్సి 11 బంతుల్లో 31 పరుగుల చేసిన నర్సికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డు దక్కింది. ఇట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని రిపోర్టర్లు మల్లారెడ్డి, శ్రీనివాస్ అదేవిధంగా రన్నర్స్ క్యాష్ ప్రైజ్ మనీని అందిస్తున్న గుంటుల్లి రామకృష్ణ, కమిటీ సభ్యులు అబ్దుల్ సలీం, కమిటీ సభ్యులు సారధి అందజేశారు. నాలుగో మ్యాచ్‌లో బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం జట్టుపై ఆచార్య స్ట్రైకర్స్ పాల్వంచ జట్టు విజయం సాధించింది. 18 బంతుల్లో 34 పరుగులు చేసి రెండు ఓవర్లు బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీసిన నజీర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.

## మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన గుంటుపల్లి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాచలంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చంద్రిక అనే ప్రగ్నెంట్ ఆవడకి అత్యవసరంగా ఓ బ్లడ్ అవసరం ఉండటంతో స్వయంగా వెళ్లి పేషెంట్‌ని పరామర్శించి ఐటీసీ సివిల్ కాంట్రాక్టర్ గుంటుపల్లి రామకృష్ణ ఇవ్వడం జరిగింది. ఆపద ఉందని, తెలిసిన వెంటనే అర క్షణం కూడా ఆలోచించకుండా వెళ్లి అరుదైన బ్లడ్ గ్రూప్ అయిన ఓ నెగిటివ్ రక్తదానం చేసిన గుంటుపల్లి రామకృష్ణకి చంద్రిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

### -బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని యువత క్రీడలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం స్థానిక యువతకు రెండు క్రికెట్ బ్యాట్‌లను అందజేశారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం ఎస్సై రాజ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ భూక్యా ఆనంద్ రావు, పిఆర్‌టియు నాయకులు రామారావు, స్థానిక వార్డు సభ్యులు బికారి భాస్కర్, చంటి, లింగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:


పినపాక నియోజకవర్గం ప్రజానీకానికి ప్రభుత్వ భాగస్వామ్యంతో కల్పించబోయే పలు అభివృద్ధి, సంక్షేమ సేవలను అందించేందుకుగాను శనివారం నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభమైన ప్రజాభవన్( నియోజకవర్గ క్యాంపు కార్యాలయం ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బషీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, మణుగూరు మండల మైనార్టీ అధ్యక్షుడు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మళ్లీ కృష్ణ, పినపాక మండల మైనార్టీ అధ్యక్షుడు మదర్ సాహెబ్, గుండాల మైనార్టీ నాయకులు అబ్దుల్ నబీ, బూర్గంపహాడ్ మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, పాషా, చోటే, మోసిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిబద్ధత గల కమ్యూనిస్టు యేసు



**చింతకాని,జనవరి 13, ప్రభాతవార్త :** తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో, ఉద్యమాలలో పనిచేసిన చాట్ల యేసు నిబద్ధత గల కమ్యూనిస్టు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు శనివారం పేర్కొన్నారు. నాగిలిగొండ మాజీ సర్పంచ్ సీపీఐ నాయకులు సంస్మరణ సభ నాగిలిగొండ గ్రామంలో నిర్వహించారు. నాగిలిగొండ గ్రామ సర్పంచ్‌గా ఉపసర్పంచ్‌గా సీపీఐ నాయకునిగా గ్రామభివృద్ధితో పాటు పార్టీ ఎదుగుదలలో విశేష కృషి చేశారన్నారు. నేటి యువత యేసు ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. చాట్ల యేసు సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సింగు నర్సింహారావు, ఏపూరి రవీంద్రబాబు, రావి శివరామకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏనుగు గాంధీ, పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు, నాయకులు పిట్టల రాంబాబు, వెంకట నర్సయ్య, విజయ్, చాట్ల బాబు, గ్రామ సర్పంచ్ చాట్ల సురేష్, బీఆర్ఎస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# పాము కుటుంబ ఆత్మీయ సమ్మెళనం





**చింతకాని, జనవరి 13, ప్రభాతవార్త :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2 తెలుగు రాష్ట్రాలలో 25గ్రామాలలో నివసిస్తున్న పాము, పాముల కుటుంబాలు సుమారు 1500ల మంది కలిసి పాము, పాముల కుటుంబ ఆత్మీయ సమ్మెళనాన్ని ఏర్పాటు చేసుకోన్నారు. ఈ సందర్భంగా పాము నాగేశ్వరరావు అద్యక్షతన పెనుగంచిప్రోలు హిరగార్డెన్‌లో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....మా కుటుంబ సభ్యులందరూ కలిసి నూతన సంవత్సర వేడుకలు సంక్రాంతా సంబురాలు సామాజిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా అమెరికా దేశం నుండి ముగ్గురు దైవ ప్రసంగీకులును కూడా ఆహ్వానించామన్నారు. అంతే కాకుండా ఆత్మీయ సమ్మెళనంలో పాము వారి కుటుంబంలో ఉన్న వృద్దులకు, వితంతువులకు వస్త్రాలను పంపిణీ చేశారు. 75సంవత్సరాలు పై బడిన దంపతులకు షష్టిపూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాము శ్రీనివాస్, పోలంపల్లి పాము వెంకన్న, లక్ష్మణ్, తెల్దారుపల్లి పాముల ప్రభాకర్‌రావు, ఖమ్మం పాముల భాస్కర్, లక్ష్మిపురం పాముల మస్తాన్‌రావు, సర్పంచ్ లక్ష్మీపురం మంగమ్మ, పాము శరాబంద్,చిల్లకల్లు పాము ఎల్లయ్య, చిల్లకల్లు విఘ్నేశ్వర్, భీమవరం పాము ప్రభాకర్, భీమవరం తదితరులందరు కలిసి తమ కుటుంబ ఆత్మీయ సమ్మెళనాన్ని ఘనంగా నిర్వహించారు.

## యువత చెడు మార్గాలకు దూరంగా ఉండడానికి క్రీడలు దోహదం



**బోనకల్, జనవరి 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్, ఆళ్లపాడు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 మండలాలస్థాయి క్రీడా పోటీలను బోనకల్ ఎస్ఐ బొల్లెద్దు సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆటలు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు ఆడడం వల్ల క్రీడాకారులకు మానసిక ఒత్తుడులు దూరం అవుతాయని, యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్న ఆళ్లపాడు యూత్ సభ్యులకు, అమ్మ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా పోటీలకు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త** మండల ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాలను శనివారం ఎన్నుకున్నారు. ఆ సంఘాల జిల్లా ఇంచార్జి తురుగంటి అంజయ్య మాదిగ, అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. ఎంఎస్‌పి మండల పార్టీ అధ్యక్షుడిగా చాకిరాల గ్రామానికి చెందిన మిట్టగణుపుల మోష వరుసగా రెండవసారి ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించే పోరాటంలో ఉద్యమిస్తామన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మండలంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి తోడ్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కోటేశ్వరరావు, దున్నా రాజు, నూకపంగు గురవయ్య, ఏపూరి సుధీర్, పందిటి నవీన్, క్రాంతికుమార్, వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## సన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



**కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త** సన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ మున్సిపల కమీనర్ ఎన్. వెంకటేశ్వరనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత గొప్పతనం, ఆయన ఆశయాలు, ఆయన మార్గాలను అనుసరించి యువత అందరూ ప్రశాంతమైన మనస్సుతో తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆయన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్, ప్రిన్సిపాల్ బిఆర్‌సిహెచ్ఎస్ నాగప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మేకల రామారావు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అభ్యుదయం వైపు నడవాలి



**మర్రిగూడ, జనవరి 13 ప్రభాతవార్త** యువత భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చెగువేరాలను ఆదర్శంగా తీసుకుని అభ్యుదయం వైపు నడవాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడల సందర్భంగా జూనియర్ కబడ్డి పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల్లో ప్రాధాన్యత కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి మరింత శిక్షణ అవసరమని, అదే రకంగా ఫిట్‌నెస్, స్నేహభావాన్ని పెంపొందించడం కోసం కులాలు, మతాలకతీతంగా నడుచుకోవడం క్రీడాకారులకు అవసరమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గ్రామ సర్పంచ్ జంగిలి ప్రసన్న రవి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గిరి విష్ణు, బద్రి, ఐతగోని నరసింహ, ఎండి హుస్సేన్, మహేశ్వరం గణేష్, ఏర్పుల శివనందిని, పగిళ్ల శ్రీను, గిరి, కరుణ్, పవన్‌చారి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక, శారీరక ధృడత్వానికి దోహదపడతాయి

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి13,ప్రభాతవార్త:** క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని,విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కుడా రాణించా లని సర్పంచ్ ఆదిరాల నాగేష్ అన్నారు, సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నాడు మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయతీలో కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతే కాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు వ్యక్తుల మద్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో దాతలు విడియాల అనిల్ అపోలో టైర్స్,సన్నాయిల ఉమామహేశ్వర్,గ్రాయ పెద్దలు పెరికేటి రామకృష్ణచారి,వస్కుల కృష్ణయ్య,ఇరుగం దిండ్ల గోవర్ధన్ గ్రామప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**చింతకాని, జనవరి 13, ప్రభాతవార్త :** ఆటల పోటీలను స్నేహపూర్వకంగా ఆడుకోవాలని ఎస్సై రాజేందర్ తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్దాయి కబడ్డీ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ.... క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఆటల పోటీల్లో గెలుపోటములు సహజమని ఇరుజట్లు సభ్యులు సహకరించుకోవాలన్నారు. ప్రతి జట్టు గెలిచిన గాని ఓడిపోయినా గాని సంతోషంగానే ఆస్వాదించాలని ఆయన అన్నారు. ఆటల పోటీల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటన జరగకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, సీపీఎం సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోలేటి నాగేశ్వరరావు, బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు కొండ గోపి, గ్రామస్తులు ఆలస్యం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి జన్మదిన వేడుకలు

**చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, నాయకులు బోడ శ్రీనివాస్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, చింటూ దశరథ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.




## రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య

పినపాక, జనవరి 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన కార్యకర్త, సూర్యన్న వీరాభిమాని సోలం రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పినపాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఇంఛార్జి, రాష్ట్ర మంత్రి సీతక్క కుమారులు ధనసరి సూర్య పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. రాజేష్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యన్న టీం సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, చందా వరప్రసాద్, పొనుగోటి చంద్రరావు, కొమరం చంటి, పడిగ సాయి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకర్షించిన అంధుని గానం

### -కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రెండు కళ్ళు కనిపించక అంధత్వం ఉన్న తన గానం ద్వారా అనేకమంది ప్రేక్షకులను ఓ అంధుడు మంత్రముగ్ధులను చేశాడు. నాగరాజు అనే గాయకుడు రెండు కళ్ళు కనపడకపోయినా అనేక పాటలను ఆలపిస్తూ శ్రోతలను ఉర్రూతలూగించాడు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్‌లో పొట్ట కూటి కోసం తన గానాన్ని వివిధ పాటల రూపంలో వినిపించి ప్రేక్షకులు ఇచ్చిన డబ్బులను తీసుకున్నాడు. పొట్ట చేతితో పట్టుకుని గ్రామాలు తిరుగుతూ తన బ్రతుకు దెరువుకు అంధత్వం అడ్డు కాదని సినిమా పాటలను నేర్చుకుని తన గానంతో అందరిని మెప్పించాడు. తన లాంటి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంతో మంది కళాకారులకు అండ దండ లేక మరుగున పడుతున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. పాత, కొత్త తరం పాటలను ఆలపిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాడు. ఏది ఏమైనా కళలను, కళాకారులను ప్రభుత్వం ఆదరించాలని, వారిని అన్ని విధాలా ఆదుకోవాలని పలువురు అభిప్రాయ పడ్డారు.

## వార్తా పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ కోరాశ్రీ

పాల్వంచ క్రైం, జనవరి 13 - ప్రభాతవార్త:



వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాల్వంచ నటరాజ్ సెంటర్‌లోని గాంధీరోడ్‌లో ఉన్న కోరా ఆస్పత్రి ఎండీ డాక్టర్ కోరాశ్రీ యాదవ్. ఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు. పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా పాల్వంచ క్రైం విలేఖరి సయ్యద్ వలీ, రూరల్ రిపోర్టర్ దేవంత్ నారాయణలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెల్విన్‌జోన్స్ జయంతి

కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:



లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్‌జోన్స్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లాకేంద్రంలోని సత్యసాయి అనాథ ఆశ్రమంలో వృద్ధులకు, అనాథ పిల్లలకు భోజన వితరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. మార్కెటింగ్ డిస్ట్రిక్ట్ లయన్స్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాస్ మాట్లాడుతూ... జీవితభీమా సంస్థలో ఏజెంట్‌గా ఉంటూ మన సంపాదనలో కొంత పరులకు సహాయ సహకారాలు అందించాలని ముఖ్య ఉద్దేశంతో 1917లో అమెరికాలో లయన్స్ క్లబ్‌ని స్థాపించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్ 216 దేశాల్లో తన సేవలందిస్తుందని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కంటి పరీక్ష ఉచిత కేంద్రాలు, శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా పాఠశాలలో అనేక మౌలిక సౌకర్యాలు కల్పించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిరిగా మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నలంద వివేకవర్ధని, శ్రీవిద్య విద్యాసంస్థల అధినేత చైతన్యకృష్ణ, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్‌చంద్, చెరుకు శ్రీనివాస్, మొరిశెట్టి మోహన్‌రావు, అడుసుమిల్లి జయప్రకాష్, సతీష్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చండ్రుగొండ, జనవరి 13 - ప్రభాతవార్త:



చండ్రుగొండ మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను చండ్రుగొండ ఎస్సై మాచినేని రవి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ... ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చని, మున్నూరు కాపు సోదరులంతా ఐక్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి సైదయ్య, వెలగల మధు, మండల గౌరవ అధ్యక్షుడు, సలహాదారు తదితరులు పాల్గొన్నారు.

## రాముడి అక్షితలు పంపిణీ

చండ్రుగొండ, జనవరి 13 - ప్రభాతవార్త:

మండలంలోని వెంకట్యాతండాలో అక్షితలు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షితలను మేళతాళాలతో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. రామభక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎంపీ ఎన్నికలకు ప్రజాశాంతి పార్టీ సిద్ధం

కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమన్వయ కర్త, అధికార ప్రతినిధి పగడాల వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ కేఏపాల్ వైజాగ్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నందున తెలంగాణలో ఎంపీగా పోటీ చేయాలనుకున్న వారిని సమన్వయం చేసే బాధ్యత తమకు ఇవ్వనున్నారని పీవీ రావు అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్ణయించే ఖర్చు పెట్టుకునే స్తోమత ఉన్న వారికే టిక్కెట్ ఇవ్వాలని, అప్పుడే ప్రజాశాంతి పార్టీకి ఉన్న ఓటుబ్యాంకు వృదా కాదని పీవీరావు అన్నారు. సమయాన్ని బట్టి పొత్తులగురించి ఆలోచిస్తామని, సరైన పార్టీ అనిపిస్తే వారితో పొత్తులు పెట్టుకుంటామని పీవీరావు అన్నారు.

## ప్రజాసేవతో పార్టీ విస్తరణకు కృషి చేయాలి

### - సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం

పాల్వంచ అర్బన్, జనవరి 13 - ప్రభాతవార్త:




కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించాలని సీపీఐ రాష్ట్ర సభ్యుడు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో సీపీఐ మండల, పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. పాల్వంచ ప్రాంతంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని మరింత విస్తరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. 2024 పార్టీ సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణను ముమ్మరంగా చేపట్టాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని నాయకత్వంలో మరింత అభివృద్ధి పనులు చేపింపుకొని పాల్వంచ ప్రాంత రూపురేఖలను మార్చుకునేందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, దుగ్గిరాల సుధాకర్, పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేంద్రాచారి, ఇట్టి వెంకట్రావ్, జ్యోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు నిర్వహించిన మన గ్రోమోర్

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కోరమండల్ మన గ్రోమోర్ తరిగొప్పుల సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతిసంబరాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50మంది మహిళలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో రంగవల్లులు వేశారు. విజేతలకు గ్రోమోర్ స్టోర్ మేనేజర్ నరసింహ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శేఖర్, అకౌంటెంట్ రమేష్, చిరంజీవి,కారోబార్ రాజకొమురయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లాస్టేషన్‌ఘన్‌పూర్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలు, పరిసరాల పరిశుభ్రత, కరోనా మహమ్మారి, సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తదితర అంశాలపై కళాజాత బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గడిపే బాలయ్య, పిన్న మల్ల సాంబయ్య, శ్రీనివాసులు, చిరంజీవి, సంపత్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంగళరావు ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, బైరుభార్గవ్ పాల్గొన్నారు.

## జ్ఞానపుష్పం పుస్తక ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రఘునాథపల్లి మండలం కిలాషాపురం గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి నక్క సురేష్ రచించిన జ్ఞానపుష్పం పుస్తకాన్ని శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవి జయరాజు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబరాజు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో వారు మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కవులు ఎందరో జన్మించారని అన్నారు. ఈ ప్రాంతం పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన, కాళోజి వంటి గొప్ప కవులను జాతికి ఇచ్చిందన్నారు. నక్కసురేష్ రచించిన జ్ఞానపుష్పం పుస్తకం అద్భుతంగా ఉందన్నారు. ఆయన ఈతరం యువ కవులకు స్ఫూర్తి అని కొనియాడారు. ప్రముఖ కవి పసునూరి దయాకర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మాచర్ల భిక్షపతి, పాల్గొన్నారు.

## కొల్లుపద్మ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు జరిగాయి. శ్రీనగర్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ఈ వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో భోగిమంటలు వేయించారు. భోగిపండ్లు పోసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, టీచర్లు పుష్ప, అంజలి, ఆయమ్మలు మణి, పద్మ, మల్లమ్మ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

### - బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్

పాల్వంచ, జనవరి 13 - ప్రభాతవార్త:



గ్రామస్థాయి నుంచి బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ సూచించారు. పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు నడిపింటి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో జరగనున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు పోవాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా సిద్ధార్థ పూలే,జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూర్గుల కరుణాకర్, గాడిద దామోదర్, కేసుపాక కృష్ణ, భాగవతపు సతీష్, నాగుల రవికుమార్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జులు తాడికల శివకుమార్, నల్లగట్ల రఘు, గంధం మల్లికార్జున్‌రావులు పాల్గొన్నారు.

## వాస్తవాలను వెలుగులోకి తేవడమే 'వార్తా' ఉద్దేశం

### - బీఆర్ఎస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ

పాల్వంచ, జనవరి 13 - ప్రభాతవార్త:

వాస్తవాలను వెలుగులోకి తేవడమే వార్తా పత్రిక ఉద్దేశమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, అధికారులకు తెలుపుతూ వాటి పరిష్కారానికి వారధిలా పనిచేస్తుందని బీఆర్ఎస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచలోని ఆయన నివాసంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తా యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ అర్బన్ రిపోర్టర్ రఘు, పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యద్ వలీ, పాల్వంచ రూరల్ రిపోర్టర్ దేవంత్ నారాయణ పాల్గొన్నారు.



## వార్త పత్రికలో కథనాలు సూపర్

### - క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ బదావత్ శాంతి

చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు సూపర్‌గా ఉంటాయని, పాఠకులకు అర్థమయ్యే రీతిలో రచనలు రాయడం ఒక్క వార్త పత్రికకే సాధ్యమని ఎంపీపీ బదావత్ శాంతి అన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు పాఠకులను ఆకట్టుకుంటుందని, మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతీ వార్తను వార్త పత్రికలో ప్రచురించడం ద్వారా పాఠకుల మన్ననలు పొందుతుందన్నారు. మండల రిపోర్టర్ జాన్సన్ డేవిడ్ (బాబు), ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే వార్తా పత్రిక ధ్యేయం

### - మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి మురళి

చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే వార్తా దినపత్రిక ధ్యేయంగా పనిచేస్తుందని చుంచుపల్లి మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి మురళి అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో వార్తా దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వార్తలు రాస్తూ ప్రజలకు పరిష్కార మార్గం చూపడంతో వార్త దినపత్రికకు ఒక ప్రత్యేక స్థానం ఉందని వారు కితాబు ఇచ్చారు. స్పాట్ వార్తలను వార్త యాప్ ద్వారా ప్రజలకు చేరవేయడంలో ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. చుంచుపల్లి మండల రిపోర్టర్ జాన్సన్ డేవిడ్ (బాబు), విద్యానగర్ పంచాయతీ కార్యదర్శి బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్-17 రాష్ట్ర క్రికెట్ జట్టుకు మండల విద్యార్థిని ఎంపిక

పినపాక, జనవరి 13, ప్రభాతవార్త



అండర్-17 రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ జట్టుకు మండలానికి చెందిన విద్యార్థిని ప్రాతినిధ్యం వహించనుంది. మండలంలోని గడ్డంవల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పోలెబోయిన అనిల్ కుమార్, అరుణ దంపతులు కుమార్తె వైష్ణవి రత్న పదో తరగతి చదువుతూ క్రికెట్‌లో సత్తా చాటి అండర్-17 జట్టుకు ఎంపిక అయి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ వైష్ణవి రత్నకు చిన్ననాటి నుండే క్రికెట్ అంటే ఇష్టంతో ఆటపై ఆసక్తి పెంచుకుందన్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ తనతండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో క్రీడలపై మక్కువ పెంచుకుంది. ఆమె కోరిక మేరకు తల్లిదండ్రులు భద్రాచలంలోని ఓ క్రికెట్ అకాడమీలో క్రికెట్ శిక్షణ ఇప్పించారు. ఆటపై పట్టు సాధించి ఇటీవల జరిగిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి అండర్-17 తెలంగాణ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి క్రికెట్‌లో రాణించినందుకు మండలంలో పలువురు ప్రశంసించారు.




## ఘనంగా ముగ్గుల పోటీలు

కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో హైమావతి, మాధవరావు దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి, భోగి సంబురాలు సందర్భంగా చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా జరుపుకోవాలని, ముత్యాల ముగ్గులు, బొమ్మల కొలువులు, పిండి వంటలు ఘుమఘుమలతో పాటు ఆకాశంలో



పతంగులతో సందడి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆళ్ల మురళీ, తూము చౌదరి, నాగేంద్రత్రివేది, తోట లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న ఏకైక పత్రిక 'వార్త'

### - నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రజాక్

కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:

నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా 'వార్తా' తెలుగు దినపత్రిక పనిచేస్తుందని ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో 2024 నూతన సంవత్సరం సందర్భంగా వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్తా పత్రికకు తిరుగులేదని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, శేఖర్, ఐఎన్‌టీయూసీ నాయకులు సత్తార్, రియాజ్, పరశురాం, రామకృష్ణ, రెహమాన్, శంకర్, గిరి, సతీష్, శశికాంత్, మోహన్, దేవేందర్ కోరి తదితరులు పాల్గొన్నారు.




# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి**

**- డీఎస్పీ రెహమాన్, ఏరియా జీఎం శాలెంరాజు**

**- సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం**






**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 13 – ప్రభాతవార్త:**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజులు అన్నారు. స్థానిక ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో శుక్రవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ విద్యాసంవత్సరం జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి క్రీడలు, సాంస్కృతిక, వివిధ రంగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సీఐ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాలమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**చంద్రుగొండ, జనవరి 13 – ప్రభాతవార్త:**
పశువైద్యశాలలో పనిచేస్తున్న గోపాలమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని చంద్రుగొండ మండల గోపాలమిత్రలు శనివారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతి పత్రం అందజేశారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమకు న్యాయం చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కోశాదికారి ప్రసాద్, వై.రాము, వెంకటదాసు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## రద్దైన రైళ్లను వెంటనే పునరుద్ధరించాలి



**పాల్వంచ, జనవరి 13 – ప్రభాతవార్త:**
భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి రద్దైన రైళ్ల రాకపోకలను వెంటనే పునరుద్ధరించాలని, అయోధ్య, తిరుపతి, షిరిడీకి ప్రత్యేక రైళ్లను నడపాలని కొత్తగూడెం వ్యాపారుల సంక్షేమ సంఘం కన్వీనర్ మొరిశెట్టి భవానిప్రసాద్ కోరారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ… ఎక్కువ మంది ప్రయాణించేందుకు ప్యాసింజర్ , ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని, ఇప్పుడు కేటాయిస్తున్న 19 రైలు భోగీలను 24కు పెంచాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఇప్పుడున్న రెండు ప్లాట్‌ఫాంలతో పాటు మరో కొత్త ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలని, సత్తుపల్లి నుంచి ఏలూరు, భీమవరం మీదుగా గుడివాడకు కనెక్టివిటీ కల్పించాలని, కొత్తగూడెం నుంచి కొవ్వూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పల్లపోతు శ్రీనివాసు, హన్స్‌రాజ్ జకోటియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

**-అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**-ప్రతి కుటుంబానికి అండగా ఉంటా**

**-రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దు**

**-మణుగూరు ప్రజాభవన్‌లో విలేకరుల సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం అని పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారితో కలిసి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, తనను ఆదరించి అభిమానించిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో సభ్యుడిలా అండగా ఉంటానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు మెచ్చేలా, నచ్చేలా ప్రజాపాలన ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా నిష్పక్షపాతంగా కృషి చేస్తానని అన్నారు. ఎక్కడికి వెళ్లినా నియోజకవర్గంపైనే మనస్సు ఉంటుందని ఇప్పటికే మూడు సార్లు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పనులతోపాటు కొత్తగా ప్రతిపాదనలు చేసి అన్ని రకాల పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ప్రజా భవన్‌కు నేరుగా రావచ్చు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పని చేస్తానని అందుకే క్యాంపు ఆఫీసుకు ప్రజా భవన్‌గా పేరు పెట్టానని అన్నారు. ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టవద్దని అభివృద్ధి అంశాలు, ప్రభుత్వ పథకాలను మాత్రమే పెట్టాలన్నారు.



ఎవరూ రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టవద్దని గౌరవంగా, హుందాగా పోస్టులు ఉండాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. అడ్డగోలుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పోస్టులు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అభివృద్ధి పనులకు వినియోగిస్తానన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, డాక్టర్ చందా సంతోష్‌కుమార్, బట్టా విజయ్‌గాంధీ, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పీరినాకి నవీన్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవులకు ఊరు వెళ్తే సమాచారం అందజేయాలి

**-పరిసర ప్రాంతాల్లో పోలీసు నిఘా ఏర్పాటు చేస్తాం**

**-కొత్త వ్యక్తులు ఇంటి పరిసరాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి**

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :**



సంక్రాంతి పండుగ సెలవులకు ఊరు వెళ్లితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలు పండుగ సందర్భంగా ఇంటిని వదిలి వేరే ప్రాంతాలకు ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందిస్తే ఆ ఏరియాల్లో పోలీసు బీట్, పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా 6303922272 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలు, గూగుల్ లొకేషన్ సమాచారం అందించాలని తద్వారా ఆ ప్రాంతాల్లో పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు లేదా నాలుగు గంటలకు ఒక సారి సాధ్యమైనంత వరకు ఎక్కువ సార్లు విజిట్ చేస్తామన్నారు. ప్రతి ఇంటికి నాణ్యమైన తాళాలు వేయాలని సూచించారు. విలువైన వస్తువులు బంగారం, వెండి, నగదును ఇళ్లలో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటికి సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని మీ ఫోన్ నందు కనెక్ట్ చేసుకుని మధ్యమధ్యలో పరిశీలించుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇంటి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లయితే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యమంగా అన్నింటిని మానిటరింగ్ చేసేందుకు మణుగూరు పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## కొత్త మైన్స్ ఏర్పాటు కోసం పని చేస్తాం

**-వంద రోజుల్లో మ్యానిఫెస్టో అమలుకు కృషి చేస్తాం**

**-మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌లో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజ్**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :**
కొత్త మైన్స్ ఏర్పాటు కోసం పని చేస్తామని ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఐఎన్‌టీయూసీ మ్యానిఫెస్టోను వంద రోజుల్లో అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శనివారం యూనియన్ డిప్యూటి జనరల్ సెక్రటరీ సోమరాజు, ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్‌లతో కలిసి మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏరియాలో ఐఎన్‌టీయూసీని ప్రాతినిధ్య సంఘంగా ఎన్నుకున్నందుకు ఏరియా కార్మిక వర్గానికి, యూనియన్ కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని, ఉత్పత్తి సాధించేందుకు యాజమాన్యంతో కలిసి పని చేస్తామని అన్నారు. కొత్త మైన్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీని కలుపుకుని కార్మికుల హక్కుల సాధన కోసం పని చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి అన్ని హక్కులు కాపాడుకుందామన్నారు. ఒక యూనియన్ పై మరొక యూనియన్ మాటలతో దాడి చేయడం మంచి పద్దతి కాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బి.రాజలింగు, బాలకృష్ణ, రవి, కుమార్, ముజాయిద్దీన్, ఆగయ్య, సూరయ్య, లాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలబడదాం

**-ఇజ్రాయిల్ అమెరికా యుద్ధ ఉన్మాదాన్ని ఖండిద్దాం**

**-సిసిప కార్యక్రమంలో ప్రముఖులు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఇజ్రాయిల్ అమెరికా దేశాలు పాలస్తీనా ప్రజలపైన చేస్తున్న యుద్ధ ఉన్మాద దాడులను ఖండిస్తూ సిసిప ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సీసీప ప్రతినిధులు, వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులు, పాలస్తీనా ప్రజలకు సంఘాభావాన్ని ప్రకటిస్తూ మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీసీప ప్రతినిధులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ రవీంద్రనాథ్, రవి మారుత్, రెహానా బేగం, కాకి భాస్కర్, విజయ్, శేషగిరిరావు, బండారు రమేష్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఐఎంఎల్ నాయకులు పాముల మోహన్ రావు తదితరులు ప్రసంగించారు. ఇజ్రాయిల్, అమెరికాలు పాలస్తీనాలోని గాజా, ఇతర ప్రాంతాలపైన చేస్తున్నటువంటి దాడుల వలన పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని వాపోయారు. పౌర స్థావరాలపైన సైతం దాడులు జరగడం వలన అనేకమంది పౌరులు చనిపోతున్నారని, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరుగుతోందని తెలిపారు. పసిపిల్లలు, వృద్ధులు, మహిళలు నిస్సాహాయక స్థితిలో చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి హెచ్చరికలను, ప్రపంచ దేశాల సూచనలను పరిగణలోకి తీసుకోకుండా అమెరికా ఇజ్రాయిల్ దుర్మార్గంగా పాలస్తీనా పైన యుద్ధాన్ని చేస్తున్నాయని అన్నారు. ఈ యుద్ధ ప్రభావం కేవలం పాలస్తీనా వరకు మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభావాన్ని చూపిస్తుందని, ఆర్థికంగా కూడా చాలా నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ ఉన్మాదాన్ని ప్రపంచంలోని ప్రజాస్వామిక వాదులందరూ నిరసించాలని కోరారు. పాలస్తీనా ప్రజలకు ప్రపంచ ప్రజలు సంఘీభావంగా నిలబడాలని, వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు. అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అమెరికా ఇజ్రాయిల్ పైన ఒత్తిడి పెంచి యుద్ధ ఉన్మాదాన్ని ఆపేలా చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యామ్నాయ పౌర సమూహం(సీసీప) ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు అండగా సంఘీభావ మానవహార కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, ప్రజాసంఘ నాయకులు గోకినపల్లి వెంకటేశ్వర్లు, యర్రా శ్రీనివాసరావు, సింగు నరసింహారావు, పోటు కళావతి, ఆవుల అశోక్, ఝాన్సీ, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, జి.రామయ్య, ఆకుల గాంధీ, ఆజాద్, మస్తాన్, వెంకటేష్, మురళీ, ఎస్ఎం.రఫీ, షేక్ మతీన్, పిన్నింటి రమ్య, ఆర్.ప్రకాష్, సమీ, వసామా తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**- బాలాజీ ఎస్టేట్స్ అధినేత రవికి సన్మానం**

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 13:**
ఖమ్మం నగరంలో శ్రీనగర్‌కాలనీ రోడ్ నెంబర్ 6లో నివసిస్తున్న శ్రీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బాలాజీ ఎస్టేట్స్, కన్‌స్ట్రక్షన్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి శుక్రవారం బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందచేశారు. వీటితో పాటు ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వత్సవాయి రవిని కాలనీ వాసులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెజోనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు కాలనీ గౌరవ అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు అధ్యక్షులు పి. మల్లయ్య, కాలనీ వాసులు కోటేశ్వరరావు, స్వరూపారాణి, ఆనందరెడ్డి, నాగిరెడ్డి, రామకృష్ణ, కృష్ణకుమారి, కృష్ణప్రియ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు

**చంద్రుగొండ, జనవరి 13 – ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై సరికొత్త తరహాలో కొందరు మోసగాళ్లు రకరకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రుగొండ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. తొందరపడి బ్యాంకు ఖాతా నంబర్లు, ఆధార్‌కార్డు నంబర్లు ఎవరికీ చెప్పవద్దన్నారు. చెరవాణిలకు వచ్చే మెసేజ్‌లను ఓపెన్ చేసి ఓటీపీలను చెప్పి మోసపోవద్దని అన్నారు. ఆశ చూపించిన బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులను తస్కరించేందుకు రకరకాలుగా మోసాలు జరుగుతున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ హెచ్‌సీ రవి, కానిస్టేబుళ్లు కృష్ణ, రజని, రాంబాబు, హోంగార్డు సురేష్ పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



**-పాల్గొన్న మేయర్ నీరజ కార్పొరేటర్ మక్బుల్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఖమ్మం నగరం 23వ డివిజన్‌లో కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వరనంయలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిధిగా నగర మేయర్ పూనుకొల్లు నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షేక్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలతో పాటు గోరింటాకు మెహిందీ పోటీలు డివిజన్‌లో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డివిజన్ మహిళలను ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ వారిలో ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, జమాల్, కరిముల్లా లాలా, డివిజన్ మహిళలు ఝాన్సీ రాణి, జ్యోతి, విమల, స్రవంతి, బతుకమ్మ, లతా, శ్రీలత, ఫక్రున్, శ్రావణి, ధనలక్ష్మి, తహరా, సుభద్ర, ప్రియాంక, ఉష, రాణి, హసీనా, అరుణ, విజయ, సుజాత, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంటాలకు పరామర్శ

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 13:**



అనారోగ్య కారణాలరీత్యా మృతిచెందిన మృతుల కుటుంబాలను మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చరవాణీ ద్వారా తెలుసుకొని వ్యక్తిగత సహాకులు చిరుమామిళ్ల రవికిరణ్ వారివారి కుటుంబాలను పరామర్శించారు. మండల పరిధిలోని బావోజీతండాకు చెందిన తేజావత్ బిచ్చా ఆకస్మిక మృతి చెందారు. ఈ కుటుంబాన్ని సంర్శించి వారిని పరామర్శించిన అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గోపాలపురం ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గొల్లపుడి నాగభూషణం కూడా మృతి చెందారు. ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు,నాయకులు దేవబత్తిని కిశోర్, పవన్, శ్రీను, రామకోటి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా 30వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు

**-ముఖ్యఅతిధులుగా తుమ్మల యుగంధర్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నగరంలో పంపింగ్ వెల్ రోడ్డు నందు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివకుమార్, స్వాతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా తుమ్మల యుగంధర్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్‌లు పాల్గొని పోటీలో గెలిచిన వారికి



బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం వచ్చిన అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి, నగర గ్రంధాలయ చైర్మన్ ఆశ్రీఫ్, కొప్పెర సరిత, లకావత్తు సైదులు, ఉస్మాన్, కీత శీను, కమలా, వేణు, అర్వపల్లి అశోక్, సాయి, చల్లా శీను తదితరులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్‌లో ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



అయోధ్య నుండి వచ్చిన పవిత్ర అక్షింతలను డివిజన్ వాసులకు వితరణ కార్యక్రమమును ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా ప్రారంభించారు. 26వ డివిజన్ సుగ్గుల వారి తోట నందు గల శ్రీరామ సాయి జ్ఞాన మందిరం నుండి ప్రారంభించారు. మేళతాళాలతో ఊరేగింపుగా ఇంటింటా వితరణ కార్యక్రమాన్ని డివిజన్‌లో చేపట్టారు.




## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

**-సింగరేణి సీఅండ్ఎండీకి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కె.విశ్వనాథ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఏరియా ఇల్లందు గెస్ట్ హౌజ్‌లో సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాంను కలిసి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు ఏరియా ఇఫ్టూ నాయకులు ఏ.మంగీలాల్ శనివారం తెలిపారు. ఎస్.ప్రసాద్, కె.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ ప్రారంభోత్సవానికి వందలాదిగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*అశ్వాపురం,జనవరి13,ప్రభాతవార్త.*



మణుగూరులోని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ప్రారంభోత్సవానికి శనివారం మండల కాంగ్రెస్ శ్రేణులు వందలాదిగా తరలి వెళ్ళారు.నియోజకవర్గంలోని ఆళ్ళపల్లి గుండాల కరకగూడెం పినపాక మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలాల కాంగ్రెస్ నాయకులతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసి పోయింది.ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం ఆయన సతీమణి ప్రమీలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తనను అత్యంత మెజారిటీ గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చందా సంతోష్ బట్టా విజయ్‌గాంధీ ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

## పండుగలకు వెళ్ళేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

*అశ్వాపురం,జనవరి13,ప్రభాతవార్త.*



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఊర్లకు వెళ్ళేవారి ఇంటిభద్రత కొరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 8712682093, 94,95,96నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ రవీందర్ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వీధులలో దొంగతనాలకు తావులేకుండా పోలీస్ పర్యవేక్షణ వుంటుందన్నారు .ప్రతిరోజు బ్లూకోట్ పోలీస్ అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తారని భద్రతకు ఢోకా వుండదని ఎస్సైలు సురేష్ తిరుపతిరావు తెలిపారు.

# ప్రజాభవన్ ప్రారంభోత్సవం

**-పినపాక ఎమ్మెల్యే పాయం దంపతులు ప్రత్యేక పూజలు**

**-అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :*

మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజా భవన్)ను శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. తొలుత ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండిత ఆశీర్వాదాలతో ప్రజాభవన్‌లోకి అడుగు పెట్టారు. ప్రజాభవన్ ప్రారంభోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలందరికీ న్యాయం చేసేలా పని చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాభవన్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, పార్టీ నాయకులకు, మిత్రపక్షాల నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, డాక్టర్ చందా సంతోష్ కుమార్, బట్టా విజయ్‌గాంధీ, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పీరినాకి నవీన్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సంక్రాంతి ముగ్గులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :*



మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. సంస్కృతి సంప్రదాయాలను



అద్దంపట్టేలా ముగ్గుల పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. తొలుత ముగ్గుల పోటీల్లో పాల్గొ న్న మహిళలకు, వైద్య సిబ్బందికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతిర్యాలలో అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలు పంపిణీ

*అశ్వాపురం,జనవరి13,ప్రభాతవార్త.*



శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి అక్షింతలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో చింతిర్యాల పంచాయతీలో ఇంటింటికి పంపిణీ చేశారు.మహిళలు కోలాటం నృత్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తూ అక్షింతలను అందజేశారు.ఈ అక్షింతలను తమ ఇంటిలోని పూజామందిరంలో వుంచుకొని 22న సోమవారం రోజు అయోధ్యలో మధ్యాహ్నం 12.30గంటలకు నిర్వహించే శ్రీ బలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట అనంతరం శిరస్సు పై వుంచుకొని స్వామివారి ఆశీస్సు లు పొందాలని,అదేరోజు సాయంత్రం ఇంటిముందు ఐదు దీపాలను వెలిగించి స్వామివారి కృఫా కటాక్షములు పొందాలని ట్రస్టు సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో చింతిర్యాల గ్రామస్తులు కోలాటబృందం ఎంతో ఉత్సా హంగా పాల్గొన్నారు.

## ప్రజాభవన్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ గాంధీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



పినపాక నియోజకవర్గ ప్రజానీకానికి ప్రభుత్వ భాగస్వామ్యంతో కల్పించబోయే పలు అభివృద్ధి, సంక్షేమ సేవలను అందించేందుకు గాను శనివారం నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభమైన ప్రజాభవన్(నియోజకవర్గం క్యాంపు కార్యాలయం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ నాయులు, మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు.

## ప్రశాంతవాతావరణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవాలి

మరిపెడ,జనవరి13,ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నిర్వహించుకోవాలని మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రభుత్వం ప్రకటించినందున పతంగులను విద్యుత్ తీగెలు, సెల్‌ఫోన్ టవర్లు ఉన్నచోట ఎగురవేయొద్దన్నారు. రోడ్ల వెంట పతంగుల కోసం పరుగులు పెట్టొద్దన్నారు. ఇంటి డాబాలపై, రోడ్లపై నిలబడి పతంగులు ఎగురవేయొద్దన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు ఆరుబయట ఖాళీ స్థలాల్లో, మైదానాల్లో మాత్రమే పతంగులను ఎగురవేయాలన్నారు. ఆయన వెంట ఎస్సై ఎండి.మౌలానా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేనుసైతం క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, జనవరి13,ప్రభాతవార్త

నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ క్యాలెండర్‌ను శనివారం సంస్థ నిర్వహకురాలు సలీమ ఆధ్వర్యంలో స్థానిక నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో నింపుతూ నేనుసైతం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గత 16సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారని అన్నారు. సంస్థను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు గట్ల శ్రీపాల్‌రెడ్డి, కృష్ణారావు, శంకర్, రవిశంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీప్తి మృతిపై సిఐడి విచారణ జరిపించాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి13,ప్రభాతవార్త

వరంగల్ ఎస్.ఆర్ యూనివర్సిటిలో అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న రాథోడ్‌దీప్తి మృతిపై సిబిసిఐడి చేత సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయా ప్రజాసంఘాల నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్.ఆర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ రెండవ సంవతసరం చదువుతున్న గిరిజన విద్యార్థి తాను ఉంటున్న హాస్టల్లో అనుమానాస్పదంగా మృతిచెందడంపై సమగ్ర విచారణ చేయించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కుర్ర మహేష్, మాదరబోయిన యాకయ్య, అడ్వకేట్ కొప్పుల రమేష్, జైపాల్, ఐలేష్, రఘువీర్ రాథోడ్‌నాయక్, మోతీలాల్‌నాయక్, శ్రీను, భీంజి, కీమానాయక్, వెంగళ్‌నాయక్, మంగిలాల్,సైదులు,జానిమియా,నర్సయ్య పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో కబాడీ,వాలీబాల్ క్రీడలు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త13:

ప్రగతిశీల యువజన సంఘం అధ్వర్యంలో మండలంలోని మర్రిగూడెం పంచాయతీ అధ్వర్యంలో యువతకు కబాడీ,వాలీబాల్ పోటీలను నిర్వహించారు.శనివారం జరిగిన ఈ క్రీడలను ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవూనూరి మధు ప్రారంభించారు. ఈ సందర్భగ అయన మాట్లాడుతూ,క్రీడలు మానసికశారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు.ఇద్దరు వ్యక్తల మధ్య స్నేహభావాన్ని పెంచుతాయన్నారు.ఈ కార్యక్రమంలో చింత నర్సింహారావు, రవి, తుపాకుల నాగేశ్వరరావు, చింత ఉదయ్,కోటయ్య, కాంతారావు,రాజేష్,విజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరంకు ఆదిత్య ఫెర్టిలైజర్స్ సన్మానం



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త13:

పట్టణంలోని ప్రముఖ ఆదిత్యా ఫెర్టిలైజర్స్ యజమానీ ఎమ్మెల్యే కోరం కనకయ్యను శనివారం ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే గెలుపొందటంరెండోసాంరి గెలిపొంది మొదటిసారి తన ఇంటింటికి వచ్చిన సందర్భంగ అయనకు అభినందనలు తెలపటంతో పాటు నూతన సంవత్సర,సంక్రాంతిశుభాకాంక్షలు తెలిపారు

## లింగమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం తండాకు చెందిన లావుడ్యా లింగమ్మ చిత్రపటానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.శనివారం నిర్వహించిన లింగమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఇల్లందు మున్సిపాల్టీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకురాలు అజ్మీర సుశీలభాయ్, కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల అప్పారావు,చింటు,ఇమామ్,యువజన నాయకులు ఆలోత్ శివ,భూక్యా శ్రీరాములు,భూక్యా శంకర్ పాల్గొన్నారు.




## ఏజీఎం బొల్లం వెంకటేశ్వర్లకు సన్మానం



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త13:

జెకె ఓసీలో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు సంబంధించిన క్యాలేండర్స్‌ను ఓసీ ప్రాజెక్టు మేనేజర్ బొల్లం వెంకటేశ్వర్లు అధ్వర్యంలోశనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,సింగరేణి సంస్థలో ఈ అసోసియోషన్ అధ్వర్యంలో అనేక మంది ఎంప్లాయిలకు సంబంధించినసమస్యలను పరిష్కరించామన్నారు. ఇదిఇలా ఉండగ ఇటీవల జరిగిన పదోన్నతుల్లో ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లను ఏఐటీయుసీ నాయకులుఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కే సారయ్య,రాజారాం,బొల్లెద్దుల శ్రీను,గడిదాస్ నాగేశ్వరరావు,అధికారులు పాల్గొన్నారు.

## ఏయిడ్స్ వ్యాధి పై ప్రజలకు అవగాహన



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త13:

ఏయిడ్స్ వ్యాప్తిని నివారించాలంటే కచ్చితంగ ఈ వ్యాధి వ్యాప్తి,దీని యొక్క ప్రభావం పై ప్రజలకు అవగాణ ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ఏయిడ్స్‌కంట్రోల్ సోసైటీ అధ్వర్యంలో శనివారం పట్టణంలోని పాతబస్టాండ్,కొత్తబస్టాండ్,జగదాంబ సెంటర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగ ప్రచారం చేసారు.అపరిచితులతో సెక్స్‌లో పాల్గొనవద్దని,ఒక వేళ తప్పనిసరి పరిస్థితిలో పాల్గొనాల్సి వస్తే కచ్చితంగ కండోమ్ వినియోగించాలన్నారు.రక్త మార్పిడి చేసే సమయంలో అన్ని పరీక్షలు చేయించుకున్నా తరువాతే అ రక్తాన్ని రోగికి అందించాలన్నారు.ఈ కార్యమ్రంలో ఈ కార్యక్రమంలో గాడ్ థరీసా మహిళా మండల ప్రాజెక్టు మేనేజర్ స్వామి,జయరాజు,పుల్లారావు,రాము,సతీష్,గురువయ్య,లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త13:



సంక్రాంతి పండుగ సందర్భంగ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగ శనివవారం అమె విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలందరు సుఖశాంతులతో పండుగను అహ్లాదకరమైన వాతవరణంలో జరుపుకోవాలనిఅ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నరు.

## టిఎస్‌టిటిఎఫ్ ర్టాష్రఅధ్యక్షులుగా ఈరునాయక్

గార్ల, జనవరి13 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరెషన్ (టిఎస్‌టిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బాణోత్ ఈరునాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం శనివారం తెలిపింది. కమ్మం పట్టణంలోని బంజారా భవన్‌లో శనివారం సంఘం రాష్ట్రకార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సంఘం రాష్ట్రఅధ్యక్షులుగా ఈరునాయక్‌తో పాటు మహబూబాబాద్ జిలా వ్యవస్థాపక అధ్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్రగౌరవ అధ్యక్షులుగా మాళోత్ శివనాయక్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈరునాయక్ మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఏజన్సిప్రాంతంలో జీఓ ఎంఎస్ నంబర్3 ద్వారా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలన్నారు. జీఓ 317 ద్వారా బదిలీలపై వెళ్ళిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పదోన్నతులతో కూడిన బదిలీలు కల్పించాలని, గత పిఆర్సిలో హెచ్‌ఆర్‌ఏ పెంపుకు జీఓను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన తునం రవి

*మాడ్గులపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం మాడ్గులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తునం శోభ -రవి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నల్లగొండ మూడు నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న మాడ్గులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

*నడిగూడెం, జనవరి 13 (ప్రభాతవార్త*



మండల ప్రజలకు ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని, ప్రతి కుటుంబంలో శాంతి, వెలు గులు నిండాలని ఆమె ఆకాంక్షించారు. పాడి పంటలకు అవసరమైన పశు సంపదను పూజించాలని, అనాధిగా వస్తున్న సంప్రదాయాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం

*కోదాడ రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త*

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికల్లో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం సాధించింది. శనివారం కోమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. సొసైటీ చైర్మన్‌గా దేవపంగు వెంకటి, వైస్ చైర్మన్‌గా దేవపంగు ముత్తయ్య, కార్యదర్శి వేమూల వీరబాబుగౌడ్‌లు విజయం సాధించారు. వారి వెంట మాజీ అధ్యక్షులు పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్, డైరెక్టర్లు కామళ్ల వెంకమ్మ, సోందుభి తదితరులు పాల్గొన్నారు.

## పులిచర్లలో మండలస్థాయి కబడ్డీ పోటీలు

*పెద్దవూర, జనవరి 13 (ప్రభాతవార్త):*

నేడు పులిచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మండలస్థాయి పోటీలు నిర్వహించబడునని ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ పోటీలు జడ్పీ హెచ్ఎస్ పులిచర్ల పాఠశాలలో 2గంటలకి ఆదివారం పులిచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కబడ్డీ పోటీలు నిర్వహించుచున్నాము. పోటీలో గెలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి 5,000 ఇవ్వబడును. కావున ఇట్టి పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంట్రీ ఫీజు రూ.500గా నిర్ణయించడం జరిగింది. ఫోన్‌నెంబర్లు 8096421130, 8688336533 సంప్రదించాలని కోరారు.

## నేతన్నలకు స్టాండ్ మగ్గాల పంపిణి

*చండూరు/గట్టుప్పల,13జనవరి,(ప్రభాతవార్త):*

గట్టుప్పల మండల కేంద్రంలో చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలను శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గుంట మగ్గాల స్థానంలో స్టాండ్ మగ్గాల కల్పనలో భాగంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గట్టుప్పల్ క్లస్టర్ పరిధిలోని గట్టుప్పల్,తేరేటిపల్లి, కమ్మగూడెం గ్రామ చేనేతలకు 493 స్టాండ్ మగ్గాలను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచ్ ఇడెం రోజా, ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, ఎంపిటిసి గొరిగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట అర్బన్, జనవరి 13 (ప్రభాతవార్త):*

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వానికి అర్జీ చేసుకున్న బాధిత కుటుంబానికి మంజూరైన ఎల్‌ఓసి చెక్కును స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండల పరిధిలోని నారాయణపురం రైతువేదిక వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని గాండ్లగూడెం గ్రామానికి చెందిన కునుసోత్ నాగేశ్వరరావు గత కొంత కాలంగా హైదరాబాద్ నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మండల నాయకుల సహకారంతో మంజూరైన రూ.1,50,000ల చెక్కును ఎమ్మెల్యే జారె బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, మాలోత్ అలీబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య అధ్యక్షునికి సత్కారం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త):*

ఇటీవల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శీమకుర్తి శ్రీనివాసరావును శనివారం ఘనంగా సత్కరించడం జరిగింది. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావును అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరరావు, ఉప్పల మురళి, పొట్టా రాజులు, లోకం సాంబశివరావు, మారుతి లక్ష్మణరావు, ఉప్పల ప్రసాద్, వీర్నాల హరిప్రసాద్, దిద్ది వీరబాబు, వసంతరావు, శ్రీను, రాజశేఖర్, నాగరాజు, ప్రశాంత్, తూతుక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌లో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

*ముదిగొండ,జనవరి 13, (ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మణికంఠ ఐఓసీ పెట్రోల్ బంక్‌లో ఆస్తి తగాదా విషయంలో పెట్రోల్ బంక్‌లోకి వెళ్ళి ఒంటిపై పెట్రోల్ పోసుకొని సాధారణ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా న్యూసెన్స్ చేసిన నాదెండ్ల కృష్ణప్రసాద్ అను వ్యక్తిని శనివారం ముదిగొండ ఎస్సై నరేష్ అరెస్ట్ చేసి జైల్లుకు పంపారు. కావున ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఇదే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

*ముదిగొండ,జనవరి 13, (ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ముదిగొండలో వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను ముదిగొండ ఎస్సై జి నరేష్ తమ సిబ్బందితో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 3దశాబ్దాల నుండి వార్త దినపత్రిక ప్రజా సమస్యలను వెలికితీయడంలో అక్కడ బాగానే ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరికంటి నరేష్‌కుమార్, నెల్లూరి శివప్రసాద్, వార్త రిపోర్టర్ గోగుల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలని వినతి

*నడిగూడెం, జనవరి 13 (ప్రభాతవార్త*

మీ చౌంగ్ తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం పంపినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయామన్నారు. టమాట, వంగ, బీర, బెండ తోటలు దెబ్బతిన్నాయన్నారు. కళ్లాల్లో ఉన్న మిర్చి తడిచి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరానికి రూ. 20 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ. 40 వేలు పరిహారం చెల్లించాలని కోరారు.




## కోతకు గురైన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, జనవరి 13 (ప్రభాతవార్త):*

ఇటీవల కురిసిన వర్షం ధాటికి మండలంలో దెబ్బతిన్న రోడ్డును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని ముకుందపురం-బొబ్బనకుంట వాగు వద్ద రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. ఈ క్రమంలో రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరితగతిన కోతకు గురైన ప్రాంతంలో మట్టి తోలించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త):*

సంక్రాంతి పురస్కరించుకొని వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన ఈ పోటీలకు పలువురు మహిళలు పాల్గొని



ఆకర్షణీయమైన, ఆకట్టుకునే ముగ్గులు వేశారు. వీరిలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. విజయవాడ రాధే గోల్డ్ అండ్ డైమండ్స్ పోరుమ్ నిర్వాహకులు కాకి నర్సింహారావు, వంటిపల్లి హర్షవర్ధన్, ఎస్ సంజీవ్, ఎన్ విద్యాధర్‌ల సహకారంతో విజేతలకు బహుమతులు ఏర్పాటు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా ట్రెజరర్ శీమకుర్తి సుబ్బారావు, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజ్, దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు జల్లిపల్లి గుప్త, సత్యవరపు బాలగంగాధర్ పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు:డిఎస్పీ

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 13 (ప్రభాతవార్త):*

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాల్వంచ డిఎస్పీ ఎన్ వెంకటేష్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ నేపధ్యంలో కోడిపందాలు, పేకాట, జూదం వంటి వ్యసనాల బారిన పడకుండా యువత దూరంగా ఉండాలని అన్నారు. చట్ట వ్యతిరేకమైన ఈ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. పండుగ పూట విషాదాలు కొని తెచ్చుకోకుండా కుటుం బ సభ్యుల మధ్య పండుగను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ: డాక్టర్ కాపా

వైరా,జనవరి13,(ప్రభాతవార్త): సంస్కృతి సాంప్రదాయాల ప్రతీకగా సంక్రాంతి పడుగ జరుపుకుంటామని ముగ్గులు కూడా వేస్తారని డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5వ వార్డులో సాయిబాబా మందిరం వద్ద ముగ్గులు నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవం అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ పూర్వం నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా నేటి పండుగలు జరుపుకుంటున్నారని, రాబోయే తరాల వారికి పూర్తిగా పండుగ యొక్క విశిష్టతలు తెలియకుండా పోయే పరిస్థితి ఉందని, వాటిని దృష్టిలో పెట్టుకొని పండుగల యొక్క ప్రాముఖ్యత వాటి యొక్క విశిష్టతను వాటి వలన ఉపయోగాలు భావితరాలకు తెలియపరచాలని ఉద్దేశ్యంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వరనయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని గాట్ అంబాసిడర్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. 5వ వార్డులోని సాయిబాబా మందిరం వద్ద లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రత్యేక పర్యవేక్షణలో రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటి ముందు ముగ్గు వేయడం వలన ఎంతో ప్రత్యేకత ఉందని క్రిమి కీటకాలు ఇంట్లోకి చేరకుండా కాపాడతాయని ఉపయోగపడతాయని ముగ్గుల్లో పెట్టేటువంటి గొబ్బెమ్మలలో ఔషధ గుణాలు ఉంటాయని వారు తెలియజేశారు. పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఆహ్లాదకరంగా ముగ్గుల పోటీలు



నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు ముగ్గుల పోటీల్లో 40 మంది మహిళలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి రూ.2016లునందిని గెలుపొందగా, రెండో బహుమతి రూ.1516లు రమ గెలుపొందగా, మూడో బహుమతి రూ.1016లు అందజేయడంతో పాటుగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సొలేషన్, ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, లయన్స్ క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సాయి మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, వై.రాజారావు, కట్ల సురేష్, వజినేపల్లి చక్రవర్తి, లగడపాటి బోసు, రామకృష్ణ, రజిని, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి సుధారాణి, మహాలక్ష్మి, కొణతం సీత తదితరులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా గద్దె నీరజ, పదిమల పుష్పలత నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాగూర్ విద్యాసంస్థల్లో జాతీయ యువజన దినోత్సవం

వైరా,జనవరి13,(ప్రభాతవార్త): స్థానిక రాగూర్ విద్యాసంస్థల్లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన క్రీడల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, ఉడుకు నెత్తురు కలిగిన యువతనిస్తే ఈ దేశపు రూపురేఖలు మారుస్తానని నాడువివేకానంద చెప్పిన మాటలను ప్రతిఒక్కరూ గుర్తించుకొని వారి బాటలో పయనించాలని అన్నారు. నేడు యువత కొత్త కొత్త ఆలోచనలు కొతనత కొత్త ప్రయోగాలతో తమలోని నీ గూడా శక్తిని బయటకు తీసి ప్రపంచానికి దిశ, దశలను నిర్దేశించాలని, కాని నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని పాఠశాల, కళాశాల స్థాయి నుంచి చెడు వ్యసనాలకు ఆకర్షితులవుతున్నారని, గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత మానసిక స్థితిని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఘర్షణలకు, హత్యలకు కారకులవుతున్నారని, దీంతో జైలుపాలవుతున్నారని అన్నారు. ఎవరికోసమో, దేని కోసమో ఎదురుచూడకండి మీరు చేయగలిగింది చేయండి ఎవరి మీద ఆశ పెట్టుకోకండి అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తుచేసుకొని యువత భారతదేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని,



ప్రపంచంలోనే భారతదేశాన్ని బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని కోరారు. యువజన దినోత్సవం సందర్భంగా రాగూర్ విద్యాసంస్థల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర పాల్గొన్నారు.

# వైరాలో ఏడిఎంఎస్ బైక్ షోరూం ప్రారంభం

వైరా,జనవరి13,(ప్రభాతవార్త): వైరా నియోజకవర్గ కేంద్రంలో సాయికృష్ణ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆడమ్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను సాయికృష్ణ ఏజెన్సీస్ నిర్వాహకులు ప్రముఖ వ్యాపారవేత్త దారా పుల్లారావు, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా షోరూంలో సాయికృష్ణ ఏజెన్సీస్ అధినేత దారా కృష్ణారావు ఆధ్వర్యంలో కంపెనీ నిర్వాహకులు, ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పొల్యూషన్ నివారించేందుకు ఎలక్ట్రికల్ బైక్‌లను తయారు చేయడం జరిగిందని అన్నారు. విద్యుత్‌చార్జింగ్‌తోనే తక్కువ ఖర్చుతో బైక్‌లను వినియోగించుకోవచ్చని తెలిపారు. పది రూపాయల విద్యుత్‌చార్జింగ్‌తో 120 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్, నాన్ రిజిస్ట్రేషన్ వాహనాలు షోరూంలో లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంఎస్ కంపెనీ బాధ్యులు పి.సంతోష్‌కుమార్, ఇరిగి రవికుమార్, కంచం వెంకన్న, మున్సిపాల్ చైర్మన్ జైపాల్,కౌన్సిలర్ మాదినేని సునీత, కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్



పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్ మిట్టపల్లి నాగి, కట్ల సంతోష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సురేందర్, మన్నేపల్లి ప్రదీప్, వర్తక సంఘం నాయకులు మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, దారా శ్రీనివాసరావు, దారా రవికుమార్, దారా మోహన్‌రావు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పోడు రైతులపై పెట్టిన కేసు ఎత్తివేయాలి...

కారేపల్లి, జనవరి 13, (ప్రభాతవార్త): పోడు భూములపై జీవనాధారంగా ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు రైతులకు తమ భూములు పై హక్కు పట్టాలు కల్పించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి గుమ్మడి సందీప్ శనివారం పేర్కొన్నారు. సింగరేణి మండలం బేకులగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల పరిధిలోని మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాలకు చెందిన గిరిజన గిరిజనేతర పేద రైతుల నుంచి అటవీశాఖ అదికారులు హరితహారం కింద దాదాపు 200ఎకరాలు తీసుకొని ప్రత్యామ్నాయ భూములు చూపుతామని కాలయాపన చేస్తున్నారని, తిరిగి గిరిజన పేద రైతులపై అక్రమంగా అటవీశాఖ అధికారులు కేసులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ రెవిన్యూ, ఫారెస్ట్ అదికారుల దృష్టికి తీసుకెళ్ళినా న్యాయం జరగకపోవడంతో ఆవేదనకు గురైన రైతులు చెట్లను తొలగించారని అన్నారు. ఈ నెపంతో వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయడం పార్టీ కార్యాలయాల చుట్టు మాటు వేయడం తగదని అన్నారు. బాధిత రైతులకు భూములు కేటాయించి పట్టా హక్కులు కల్పించి, వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్నీ రాకేష్, మండల నాయకులు గుగులోతు తేజ, భాస్కర్, అప్పారావు, గుమ్మడి సరోజిని, పీవైఎల్ జిల్లా




అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన సిక్స్ టు సిక్స్ క్రికెట్ పోటీలు



వైరా,జనవరి13,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని సత్రం బజార్‌లో గల స్థానిక శ్రీనికేతన్ స్కూల్ నందు గత ఐదు రోజులుగా రేచర్ల రామయ్య జ్ఞాపకార్థం రేచర్ల బ్రదర్స్, సత్రంబజార్ యూత్ నిర్వహిస్తున్న సిక్స్ టు సిక్స్ క్రికెట్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి సెక్రటరీ కట్ల రంగారావు, ఫణీతి సైదులు, మండదపు రామారావు, మిట్టపల్లి నాగి, దార్ల శేఖర్, దార్ల శేఖర్, మోహన్‌రెడినద, మచ్చా రామారావు, టోర్నమెంట్ నిర్వాహకులు రేచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని విక్టరీ బాయ్స్ 2 వైరా రూ.12116లు, ద్వితీయ బహుమతిని ఆల్ ఆర్వన్ ఫ్యామిలీ రూ.8116లు, తృతీయ బహుమతి రూ.5116లు వైరా రాయల్స్ గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ అంజాద్, అన్సర్, రాము, సాయి, ప్రసాద్, శ్రీకాంత్, గోపి, రాజా, సత్రం బజార్ యూత్ పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ



కారేపల్లి,జనవరి 13, (ప్రభాతవార్త): శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని శనివారం కారేపల్లిలో గడప గడపకు నిర్వహణ కమిటీ తిరుగుతూ అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కాషాయపు జెండాలు చేత పట్టి మహిళలు సాంప్రదాయక దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే చప్పులతో భాజా భజంత్రీల నడుమ అయోధ్యలోని అక్షింతలకు ఊరేగింపుగా ర్యాలీ తీసి రామనామ స్మరణతో అక్షింతలు విశిష్టతను వివరిస్తూ గ్రామాల్లోని పురవీధుల్లో తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అయోధ్యలో ఈ నెల 22న బాల శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారని ఆ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి ముందు దీపాలు వెలిగించి అక్షింతలను శిరస్సు పై జల్లుకొని పెద్దవారి ఆశీస్సులను పొందాలని తెలిపారు. ఇలా చేయడంతో అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో స్వయంగా భాగస్వాములౌతామని తెలిపారు. ఈ అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో వీహెచ్పీ కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో దర్శనమిస్తున్న వలస కూలీలు







**కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్న కోరుకొండి, మర్లపాడు, వెన్నవల్లి, దారుకా బంజర్, పోచవరం, వెంకటాపురం తదితర గ్రామాలకు మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి మిర్చి కోతల కొరకు కొందరు రైతులు సుమారు 500 మందిని వాహనాలలో గత రెండు రోజుల క్రితం తీసుకొచ్చారు. మండల పరిధిలోని మర్రి అశోక్ ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చారు. వారు జనవరి నుంచి మార్చి చివరి వరకు పొలాల్లోనే ఉంటూ కూలీకి మిర్చి కేజికి రూ. 10/-ల చొప్పున రోజు వారి రూ. 500/-లు సంపాదించుకుని మూడు నెలల పాటు ఇక్కడనే ఉండి మార్చి నెలలో తమ స్వంత గ్రామాలకు వెళతామని వారు చెబుతున్నారు. ఇదే విధంగా వారిని విలేకర్ల బృందం పలకరించగా మేము డిగ్రీ వరకు చదువుకున్నామని, జీవన భృతి కోసం తెలంగాణ రాష్ట్రం వచ్చామని నిరుద్యోగులు సూచిస్తున్నారు. మేమంత ఇంటర్ చదువుకుని ఉద్యోగాల్లేక జీవనం కోసం కూలి పనులకు వచ్చామని పేర్కొన్నారు. రైతులు ఒక్కొక్కరు సొంత పొలం, కౌలు పొలం చేసుకుంటున్న సమయంలో కూలీల కొరత కారణంగా ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను వాహనాల ద్వారా రప్పించామని రైతులు పేర్కొంటున్నారు. మండల పరిధిలో మిర్చి రైతులు సుమారు వెయ్యి మంది ఉండగా, మూడు వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం తక్కువ ధరకు నాణ్యంగా మిరపకాయలు ఇతర రాష్ట్ర కూలీలు మిర్చి కోత తక్కువ ధరకు కోస్తున్నందువలన ఇతర రాష్ట్రాలకు కూలీల వైపు రైతుల చూపు పడింది. మూడు నెలల పాటు వారికి కావాల్సిన సామాగ్రిని అందిస్తూ, సౌకర్యం కల్పిస్తూ మూడు నెలల పాటు సుమారుగా రూ. 20 వేలు సంపాదించుకుని వెళ్తూ ఉంటామని వారు తెలిపారు. మండలంలో వలస కూలీలు 500 కుటుంబాల వారు జీవనం కోసం తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజులుగా ఉంటూ పొలాల్లోనే గుడిసెలు వేసుకుని పేదలు జీవనం కొనసాగిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త**




వికసిత్ భారత యాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని వెంగన్నపేట, అన్నారుగూడెం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి నాయకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజలనుద్దేశించి క్రింది స్థాయి లబ్దిదారులకు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలను, అభివద్ధి కార్యక్రమాలను, వాటి ఆవశ్యకతను వివరిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె కృష్ణారావు, తొండపు మధు, రాయల రమేష్, చౌడ నాగేశ్వరరావు, వేణుగుదురు, చంద్రశేఖర్, ఎఎన్ఎంలు శిరీష, పద్మావతి, కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీనివాసరావు, శరత్‌బాబు, బాబు వెంకటేశ్వర్లు, రావూరి అప్పారావు, సురేష్, ఎల్లంకి వెంకటేశ్వర్లు, గోవిందు శ్రీనివాసరావు, గోవింద నరసింహారావు, ఐకెపిప్రతినిధులు, వైద్యసిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ అక్షింతలు పంపిణి

**తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ అక్షింతలు శనివారం పంపిణీ చేశారు. ముందుగా భక్తులు ఊరేగింపుగా అక్షింతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మేళతాళాలతో భక్తులకు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కట్టా రమా కాంత్, గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలైఖ్య అశోక్, కమిటి ప్రధాన కార్యదర్శి చావా విష్ణు, కోశాధికారి సాధం రమేష్, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు వనిగండ్ల మాధవరావు, గ్రామ పెద్దలు చావా నర్సింహారావు, వనిగండ్ల కోటేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, వనిగండ్ల కృష్ణమూర్తి, పసుపులేటి గోపాలరావు, చావా తిరుమలరావు, అనిల్, వీరేందర్, రామారావు, శ్రీనివాసరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సండ్ర

**పెనుబల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రామకృష్ణయ్యకు నివాళులర్పించిన దయానంద్

**కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన అబ్బూరి రామకృష్ణయ్య మృతిచెందగా వారి పార్దీవదేహాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ శనివారం సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వానరులకు ఆహారం అందజేసిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రి అటవీ ప్రాంతంలో గల వానరులకు శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆహారం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా ఇంటికి వెళ్ళి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, కరీముల్లాతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆలయాలను శుభ్రం చేయించిన నాయకులు



**పెనుబల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

దేవాలయాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పెనుబల్లిలో గల శ్రీ కోదండ రామాలయాన్ని శనివారం ఉదయం ఆ దేవాలయ చైర్మన్ చిట్లూరు సత్యనారాయణ, దేవాలయ పునరుద్దరణ కమిటీ వేముల కామేశ్వరరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు, గోదా శ్రీనివాసరావు, అనుమోలు సాంబశివరావు, ఆచంట రమేష్ నాయుడు, గోవర్ధన్ తదితరులు మహిళలతోనూ ఆలయాన్ని శుభ్రం చేయించారు. అనంతరం వియం. బంజర్‌లో గల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రపరచి మండలంలో మిగిలిన దేవాలయాలను కూడా శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టారు.

## వృద్దులకు దుస్తులు, దుప్పట్లు పంపిణి



**పెనుబల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

శ్రీరామ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాయకులగూడెం గ్రామంలో శనివారం 50 మంది వృద్దులకు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి సత్తుపల్లి ఏసిపి రామానుజం చేతుల మీదుగా కొత్త బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఏసిపిను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వియం. బంజర్ రూరల్ సిఐ హనూక్, ఎస్సై సూరజ్, ప్రముఖులు వేముల నరసింహారావు, వంగా గిరిజాపతిరావు, మేకతొట్టి కాంతారావు, కొత్తగుండ్ల అప్పారావు, మారత నారాయణ, మందా వెంకటేశ్వర్లుతో పాటు 200 మంది సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

**కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగకు కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాటలు, కోడిపందాలు నిర్వహించినట్లయితే, గ్రామీణ పట్టణ ప్రజలు సమాచారాన్ని అందించాలని ప్రజలను కోరారు. పండుగ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్ళేవారు, విలువైన ఆభరణాలు జాగ్రత్తపరచుకుని వెళ్ళాలని కోరారు. అలాంటివి గృహాల్లో ఉన్నట్లయితే తమకు సమాచారం అందించాలని, అలాంటి గృహాల మధ్య ఎక్కువ పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామ, పట్టణాలలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా నిర్వహించుకోవాలని ఎస్సై కోరారు. పతంగులు ఎగురవేసే జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమతి లేకుండా రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఎలాంటి లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నాయకులు లాలు నాయక్ మృతి తీరని లోటు

**కామేపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):** కామేపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్ మృతి తీరని లోటు అని వారి సేవలు మరువలేనివని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్,మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు,జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్,షేక్



ఫతేహమ్మద్,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రమైన కామేపల్లిలో గ్రామ,మండల కాంగ్రెస్ కమిటీలు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన లాలు నాయక్ సంతాప సభలో వారు పాల్గొని ప్రసంగించారు.లాలు నాయక్ ఆశయ సాధనకు కృషి చేస్తాం అన్నారు.హస్తం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.2.35 లక్షల చెక్కును



గోపాల్‌రెడ్డి,ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా అందజేశారు.తొలుత లాలు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని లాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని అన్నారు.నిరంతరం పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని వెల్లడించారు.లాలు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు.ఈ సంతాప సభలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే రాకేష్,బిజెపి రాష్ట్ర నాయకులు భాగం రంగారావు,జిల్లా నాయకులు జాలే శ్రీనుయాదవ్,పోలూరి రామచంద్రయ్య, సర్పంచులు అజ్మీర అర్జున్,కోడెం సులోచన,లాకావత్ సునీత, డి.బాలు,ఎం.రామచందర్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, సునీత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, మాజీ ఎంపిటీసీ దొడ్డిగర్ల సుందరం, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, బీసీ సెల్ మండల



అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు,మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, నల్లమోతు వెంకటనర్సయ్య,మాలోత్ బావుసింగ్, మాజీ ఎంపీపీలు జర్పల లక్ష్మణ్‌నాయక్, మాలోత్ సరిరామ్‌నాయక్, కొర్ర రాములు, బండి నర్సింహారావు, అజ్మీర శివ, ఆలోత్ శివ, భూక్యా శ్రీరాములు,అజ్మీర రవి,అజ్మీర భాస్కర్, బానోత్ నర్సింహానాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.కాగా తొలుత లాలు కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు అంతోటి అచ్చయ్య,అజ్మీర రాందాసునాయక్,అజ్మీర రాజు, కన్నమాల రాంబాబు,గండమాల చందర్‌రావు,మేదర శ్రీనివాస్,జల్లి రాములు,చిప్పలపల్లి పుల్లయ్య పరామర్శించారు.నాయక్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

## పెనయేలు సంస్థ సేవలు అభినందనీయం

**మునగాల, జనవరి 13 (ప్రభాతవార్త)** మండలంలో అతి పెద్ద క్రైస్తవ సంఘంగా పేరుపొందిన పెనయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ సుదర్శనం చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పెనయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ క్రైస్తవుల కొరకు అడిగిన సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశానవాటిక ప్రహారీ గోడ నిర్మాణానికి, రానున్న ఎన్నికల్లో మండలంలోని క్రైస్తవులకు కోఆప్షన్ పదవిన ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య,



జడ్పీటీసి నల్లపాటి ప్రమీల, ఉప్పుల రజిత జానకిరెడ్డి, కాసర్ల కోటయ్య, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, రూఫస్ నాయక్, వేనేపల్లి వీరబాబు, శామ్యూల్‌సన్, ప్రవీణ్, రాజేష్, ప్రభాకర్ లూకా, సుధాకర్, ఉదయ్, యశ్రోన్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సేంద్రీయ పద్ధతిలో మిద్దె సాగులు

**కోదాడ రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త** మిద్దె తోటలను సేంద్రీయ పద్ధతిలో పెంచే విధానాలు, వివిధ రకాల కూరగాయల మొక్కలు, పండ్ల మొక్కలు, పూల మొక్కలు, పెంపకంలో మెళకువలు, మొక్కల పెంపకంలో వచ్చే సమస్యల పరిష్కార మార్గాలను, అనుభవాలను చర్చించుకునేందుకు సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ సంస్థ ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని గుత్తా కరుణ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మిద్దె సాగు మెళకువలు, సేంద్రీయ పద్ధతిలో కూరగాయల మొక్కలను పెంచి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఒరుగంటి రోజా, మంజుల, రమాదేవి, నాగుబండి జ్యోతి, కరుణ, షర్మిల, సంధ్య, శ్రీకల్పన, సత్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కఱవైగళ్ ఉత్సవం

**కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త** తమ్మరబండపాలెం గ్రామంలో స్వయంవ్యక్తముగా వేంచేసియున్న శ్రీ దేవల్ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధనుర్మాసం తిరుప్పావై ప్రవచనాలు దివ్యంగా సాగుతున్న నేపథ్యంలో శనివారం 9 గంటలకు 28వ పాశురమన కఱవైగళ్ పాశురార్థ వివరణ, తాత్పర్యం, ప్రాశస్త్యం గురించి చాలా వైభవంగా ప్రవచనం నిర్వహించబడింది. ఆ తరువాత ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు శ్రీవారి శ్రవణ నక్షత్రయుక్త మాస కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది.

అనంతరం మహా నివేదన, మంగళాశాసనము, తీర్థ ప్రసాద వినియోగం, పీటల మీద కూర్చున్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీమాన్ ముడుంబై వేణుగోపాలచార్యులు, నారాయణచార్యులు, ప్రవచనకర్తలు ముడుంబై లక్ష్మణాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఈవో టివి చలపతి, అశేష సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత





**నేలకొండపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):** సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని సంతూర్ వారి సౌజన్యంతో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నాచేపల్లి గ్రామం న౦దు మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను అందచేసారు. అలాగే, పోటీలలో పాల్గొన్న మహిళలకు అందరికి కన్సోలేషన్ బహుమతులను అందచేసారు. ఈ ముగ్గుల పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, పొన్నగాని శ్రీనివాసరావు, మచ్చ రఘుపతిరావు, మచ్చ రేణుక, నంచర్ల దేవిప్రసాదు, జివిరమణగుప్తా, పచ్చ తిరపతయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, పీర్లెస్ చారి, చీట్ల భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):** అయోధ్య భవ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను గడప గడపకు చేర్చే కార్యక్రమంలో భాగంగా శనివారం కొరట్లగూడెం గ్రామం నందు గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నందు అక్షింతలకు భక్తులు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం, అక్షింతలను గ్రామంలో ఊరేగింపు జరిపి ఇంటింటికి తీసుకు వెళ్ళి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, గ్రామ పెద్దలు తోట సుబ్బయ్య, వాసంశెట్టి నాగేశ్వరరావు, మల్లూరి నాగార్జున, వెలిశాల నాగేశ్వరరావు, గురిజాల ఉపేందరరావు, గురిజాల వీరబాబు, మార్తి వెంకటేశ్వరరావు, దేగల హరిప్రసాదు, మంకినపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆరెగూడెంలో ముగ్గుల పోటీలు

**నేలకొండపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీ ఉదయం 9గంటలకు ఆరెగూడెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ నందు జి.ఎన్.కే. దవలపర్స్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, ఉపసర్పంచ్ వడ్డె యుగంధర్ హజరౌతారని వారు చెప్పారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా టైలరింగ్ మిషన్, గ్రైండర్, మిక్సీలను అందచేయనున్నట్లు వారు చెప్పారు. ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, జనవరి 13, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, శక్తి వంచన లేకుండా సమస్యల పరిష్కారం చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాకల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని వీడీయోస్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్-143) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ... తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణంను పూర్తి చేస్తానని చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛ జీవితం అనుభవించేందుకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జీతాయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, జిల్లా బాధ్యులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, టౌన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి, కాపర్తి నరేంద్ర, ఉత్కంఠం శ్రీనివాస్, మంద మోహన్‌రావు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, పప్పుల వేణు, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట సొసైటీ ఛైర్మెన్‌పై అవిశ్వాసం

**నోటీస్ జారీచేసిన సహకార శాఖ**

**వచ్చే నెల 2 న ముహూర్తం**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

మొత్తానికి అనుకున్నంతా అయింది. ప్రభాతవార్త ముందే పసిగట్టినట్టుగా., దమ్మ పేట సహకార సంఘ అధ్యక్షులు (ఎల్ఎస్ సిఎస్ లిమిటెడ్) రావు.జోగేశ్వరరావు మీద అవిశ్వాస తీర్మానానికి నోటీస్ జారీ అయింది. డైరెక్టర్లు ఎల్లిన.రాఘవరావు, ఆబోతు, చెన్నకేశవరావులు తత్తిమా 9మంది సభ్యుల తరపున ఈమేరకు రిజిస్ట్రార్ కోఆపరేటివ్ ఇచ్చిన లేఖ దరిమిలా., అండర్ సబ్‌సెక్షన్(3) ఆఫ్ సెక్షన్ 34ఆఫ్ టిసిఎస్ ఏక్ట్-1964 సబ్‌రూల్(1) 24-ఎ ప్రొవిజన్ ద్వారా ఆర్‌సి నెంబర్: 2331/2023డి తేది: 12.01.2024 పై తాఖీదు విడుదలయింది. ఇందుకోసం జిఒ ఎంఎస్ నెంబర్: 1/10.01. 2024 కూడా ఇచ్చారు. వచ్చే నెల అంటే 02.02.2024 తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమా వేశం జరుగుతుందని, ఇందులో అవి శ్వాస తీర్మాన ప్రక్రియ జరుగుతుందని వివరించారు.

# రైతులకు ఒకేసారి రుణమాఫీకి కసరత్తు

- **లేనిపక్షంలో రెండుదశల్లో పూర్తి**
- **వడ్డీభారం పడకుండా సమాలోచనలు**
- **రుణమాఫీకి ప్రత్యేక కార్పొరేషన్**
- **బ్యాంకుల ద్వారా చెల్లించే రీతిలో ఏర్పాట్లు**
- **ఆర్థిక సంస్థలతో ప్రభుత్వం సంప్రదింపులు**
- **2023 డిశెంబర్ 7 కటాఫ్ తేదీ నిర్ణయం**
- **సంక్రాంతి పండుగ సందర్భంగా తీపికబురు**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 13:** గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు పంట రుణాలను ఒకేసారి మాఫీ చేస్తామని ఇచ్చిన భరోసాకు కసరత్తు జరుగుతుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డిశెంబర్ 7వతేదీన కొలువుదీరింది. ఈ తేదీ వరకు వున్నటువంటి రు. 2లక్షల లోపు పంట రుణాలను పరిగణలోకి తీసుకొని మాఫీ చేసేయోచనలో వుంది. ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు స్పష్టమైన గణాంకాల వివరాల సేకరణ సమర్పించాలని ఎస్ఎల్‌బిసీని ఆదేశించినట్లు తెలుస్తుంది. పంట రుణాలను ఎప్పటినుంచి పరిగణలోకి తీసుకుంటారనేదానిపై స్పష్టత రావాల్సి వుంది. మరోవైపు వివరాల సేకరణలో నిర్దేశించిన గడువులోపు నివేదికలు అందినయెడల ఏ తేదీనుండి మాఫీ చేయాలనే దానిపై క్లారిటీ వస్తుందని అధికారులు అంటున్నారు. బ్యాంకర్లు సమర్పించిన ప్రిలిమినరీ డేటా ప్రకారం రు. లక్ష లోపు పంటరుణాలే వున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఎస్‌బిఐ లెక్కల ప్రకారం సుమారు పంటరుణాలు రాష్ట్ర వ్యాప్తంగా 22వేల కోట్లని తెలుస్తుంది. అన్నీ బ్యాంకులు పంటరుణాలను ప్రతి ఏటా లక్షలోపు ఇచ్చిన వాటిని తిరిగి రెన్యూవల్ చేస్తున్నాయి. రైతులపై వడ్డీ భారం పడకుండా ఒకేసారి కాకపోయిన రెండు దశల్లో పూర్తి చేయాలనే సంకల్పంతో వుంది. రుణమాఫీకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంద్వారా రెండు లక్షల లోపు క్రాప్ లోన్లు తీసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరనుంది. బ్యాంకులద్వారా చెల్లించే రీతిలో రాష్ట్ర సర్కారు గ్యారంటీ ఇచ్చి ప్లాన్‌ను సిద్ధం చేయడానికి ముందుకు వెళ్లే ఆలోచనలో వుంది. ముందుగా రైతులకు రుణమాఫీ చెల్లించిన తర్వాత బ్యాంకులకు విడతల వారీగా ప్రభుత్వం జమచేయనుంది. ఇదేక్రమంలో ఎస్ఎల్‌బిసి ప్రకారం ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు చేయనుంది. ప్రభుత్వం, బ్యాంకుల లెక్కల ప్రకారం సుమారు 28వేల కోట్ల మేరకు రైతుల రుణమాఫీ చేయడానికి బడ్జెట్ అవసరముంది. నిధులకోసం ప్రాథమిక అంచనా ప్రకారం ప్రభుత్వం పంట రుణాల మాఫీపై దృష్టి కేంద్రీకరించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన ప్రకారం క్రాఫ్ లోన్ల మాఫీ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న విషయం తెలిసిందే. బ్యాంకులకు ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో చెల్లించే విధంగా రాష్ట్ర ఖజానాని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై భారం పడకుండా ఇలాంటి ప్రక్రియను పూర్తి చేయడానికి అధ్యయనం జరుగుతున్నట్లు తెలుస్తుంది. బ్యాంకులు రైతులకు రుణమాఫీ సొమ్మును క్లియర్ చేసిన తరువాత అట్టి బకాయిలను నాలుగైదు ఏండ్లలో తిరిగి చెల్లించే విధంగా మార్గదర్శకాలు రూపొందించే అవకాశం వుంది. ప్రభుత్వం బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చి రైతు రుణాలను మాఫీ చేయాలనే కోణంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుందని తెలుస్తుంది. ఇదిలావుండగా పంటరుణాల మాఫీలో రైతులలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నికోణాల్లో సంపూర్ణన్యాయం రుణమాఫీ ద్వారా స్టేట్‌లెవల్ బ్యాంకర్ల కమిటీ ఏర్పాటు చేసి ప్రాథమిక అంచనాకు మార్చిలో జరగనున్న బడ్జెట్‌లో నిధులు సమకూర్చే అవకాశం వుంది. మరోవైపు సంక్రాంతి పండుగ సందర్భంగా రుణమాఫీ తీపికబురు ప్రకటన వెలువడుతుందని ఆనందోత్స వాల్లో వున్నారు.



## కమనీయం .. రమణీయం..

## రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు దాతలు విరాళం సమర్పించారు. ముందుగా హైద్రాబాద్ పట్టణం మణికొండకు చెందిన తాటికొండ గౌరీహరిణి రూ.1లక్ష విరాళం సమర్పించారు. అదేవిధంగా హైద్రాబాద్ పట్టణం అమీన్‌పూర్‌కు చెందిన శ్రీరంగం కార్తీక్, శ్రీరామ్‌లక్ష్మి లావణ్య దంపతులు రూ.1,00,116లను సమర్పించారు. ముందుగా శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో శాలువాలతో సత్కరించగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## భద్రాద్రి రామయ్య సేవలో మణుగూరు ఎమ్మెల్యే పాయం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం మణుగూరు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.